

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

ఢిల్లీకి సీఎం చంద్రబాబు



సంపుటి : 14 సంచిక : 53 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 21-02-2026 పేజీలు :12 వెల :03/-


## ట్రంప్‌కు బిగ్ షాక్ -టారిఫ్‌లను కొట్టేసిన యూఎస్ సుప్రీం కోర్టు



అమెరికా సుప్రీం కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లను యూఎస్ సుప్రీం కోర్టు కొట్టేసింది. టారిఫ్‌లు విధించే అధికారం అధ్యక్షుడికి కానీ, వైట్‌హౌస్‌కు కానీ లేదని ప్రకటించింది. ఇప్పటి వరకు వివిధ దేశాల నుంచి వసూలు చేసిన సుంకాలను ట్రంప్ తిరిగి చెల్లించాల్సిందేనని యూఎస్ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇక సుప్రీం కోర్టు తీర్పుతో యూఎస్ స్టాక్ మార్కెట్లు లాభాల బాటపట్టాయి. మరోవైపు ఇప్పటికే ట్రంప్.. భారత్‌పై 18 శాతం సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. భారత్‌పై విధించిన 18 శాతం సుంకాలు కూడా అనధికారమేనని సుప్రీం పేర్కొంది.అమెరికాలోకి ప్రవేశించే ఉత్పత్తులపై సుంకాలకు సంబంధించి ట్రంప్ దూకుడుగా వ్యవహరించడం అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం-1977కి విరుద్ధమని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. ఈ తీర్పును ప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్స్ వెల్లడించారు. అయితే సుంకాలపై ట్రంప్ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఆరుగురు, అనుకూలంగా ముగ్గురు జడ్జిలు విడివిడిగా తమ తీర్పును ఇచ్చారు.

## హైదరాబాద్‌లో ఏఐ వార్ సిద్ధం: సీఎం రేవంత్‌రెడ్డి



ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు.ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ(శుక్రవారం) పాల్గొని ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో

## మార్చిలో సంతకాలు, ఏప్రిల్‌లో అమల్లోకి

**అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై పీయూష్ గోయల్ వెల్లడి**



భారత్-అమెరికా తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై మార్చిలో సంతకాలు జరిగే అవకాశం వుందని, ఏప్రిల్‌లో అమల్లోకి వస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ శుక్రవారం తెలిపారు. అలాగే బ్రిటన్, ఒమన్‌లతో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కూడా ఏప్రిల్‌లోనే అమలయ్యే అవకాశం వుంది. కాగా న్యూజీలాండ్‌తో కుదుర్చుకునే ఒప్పందం సెప్టెంబరు నుండి అమల్లోకి రావచ్చని గోయల్ తెలిపారు. సాధ్యమైనంత త్వరగా వాణిజ్య ఒప్పందాన్ని అమలు చేయాలని యురోపియన్ యూనియన్ కూడా కోరుకుంటోందని చెప్పారు. వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన ప్రస్తావనాంశాలను భారత్, కెనడాలు ఖరారు చేస్తున్నాయని తెలిపారు. భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం తొలి దశను ఖరారు చేయడానికి వచ్చే వారం వాషింగ్టన్‌లో ఇరు దేశాల ముఖ్య ప్రతినిధులు భేటీ అవుతారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటా లకు సిద్ధం కావాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే.జగ న్నాథం పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం. అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటా లకు సిద్ధం కావాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే.జగ న్నాథం పిలుపునిచ్చారు. అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్స వాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాజ్‌విహార్ కూడలిలో సీపీఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జగన్నాథం మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, రాజ కీయ అసమానతలను అంతం చేయాలన్నారు. ఆదాని, అంబానీ, నీరవ్ మోదీ, లలితమోదీ లాంటి వారి ఆస్తులను జాతీయం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృ ష్ణారెడ్డి, జిల్లా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటా లకు సిద్ధం కావాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే.జగ న్నాథం పిలుపునిచ్చారు.సహాయ కార్యదర్శి నక్కి లెనినబాబు, సహాయ కార్యదర్శి సి.మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## 'గాడెస్ ఆఫ్ ఫోక్ సమ్మక్క జాతర' గ్రంథావిష్కరణ

**-ప్రజా భవన్‌లో ఘనంగా ఆవిష్కరించిన మంత్రి సీతక్క**

**-కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్‌కు అభినందనలు**



ప్రజా భవన్‌లో 'గాడెస్ ఆఫ్ ఫోక్ సమ్మక్క సారలమ్మ జాతర' కాఫీ టేబుల్ పుస్తకాన్ని మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె ఆనందం వ్యక్తం చేస్తూ పుస్తకాన్ని రూపొందించిన కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్‌కు అభినందనలు తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరలోని అరుదైన చిత్రాలతో రూపొందించిన ఈ పుస్తకం జాతర వైభవాన్ని ప్రతిబింబిస్తుందని మంత్రి పేర్కొన్నారు. జాతర ఆధ్యాత్మికత, గిరిజన సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని ప్రతీ పుటలో ఆవిష్కరించారని తెలిపారు.

## ఇంటర్ పరీక్షలకు పటిష్ఠ ఏర్పాట్లు

**-జిల్లాలో 85 కేంద్రాలు**



ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 81 వేల మంది...ఈనెల 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని, ఎటువంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి ఆదేశాలు ఇచ్చారు. శుక్రవారం తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడుతూ 85 కేంద్రాల్లో జరగనున్న పరీక్షలకు ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 81 వేల మంది హాజరుకానున్నారన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటుచేసి 144 సెక్షన్ అమలుచేయాలని ఆదేశించారు. అన్ని కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటుచేయాలని, తాగునీరు అందుబాటులో ఉంచాలని, నిరంతరం విద్యుత్, హైస్పీడ్ ఇంటర్‌నెట్ సదుపాయం కల్పించాలన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా అదనపు బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఇంటర్ బోర్డు పర్యవేక్షణాధికారి మురళీధర్ మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం పరీక్షలు 40,165 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలు 40,836 మంది రాస్తున్నారన్నారు. ప్రథమ, ద్వితీయ ఏడాది విద్యార్థులకు రోజు తప్పించి రోజు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. సమీక్షలో పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## థ్యాంక్యూ ఇండియా



3రోజుల భారత్ పర్యటనపై ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ భారత్‌లో తన మూడు రోజుల పర్యటనను ముగించుకుని తిరుగు పయనమయ్యారు. తన పర్యటనపై 'థ్యాంక్యూ ఇండియా' అంటూ ఆయన స్పందించారు. ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో పాలుపంచుకోవడంతోపాటు ప్రధాని మోదీతో మెక్రాన్ కీలకమైన ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ వివరాలు 'ఎక్స్'లో పంచుకున్నారు. ఈ పర్యటనలో తాను పాల్గొన్న సమావేశాల వీడియోలను ఈ పోస్టుకు జత చేశారు. నమస్తే అంటూ ఆ పోస్టును ప్రారంభించిన ఆయన, తనను భారత్ గొప్పగా స్వాగతించిందంటూ సంతృప్తిని వ్యక్తం చేసింది. చివరిసారిగా 2024లో భారత్‌లో తాను చేసిన పర్యటనను గుర్తుచేసుకుంటూ, మోదీ నేతృత్వంలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో పాల్గొనడం గొప్ప అనుభూతిని ఇచ్చిందని వ్యాఖ్యానించారు.

## మోడీ బిజీగా ఉన్నారు -జై రామ్ రమేష్



ఢిల్లీలో జరిగిన ఎఐ సదస్సు గురించి కాంగ్రెస్ నేత జైరాం రమేష్ మోడీపై పరోక్షంగా విమర్శలు చేశారు. స్వయం ప్రకటిత విశ్వగురు (మోడీ) ప్రపంచానికి సంక్షిప్తాల ద్వారా జ్ఞానాన్ని అందించడంలో బిజీగా ఉన్నారు అని జై రాం రమేష్ ఎక్స్ పోస్టులో వ్యాఖ్యలు చేశారు. అలాగే గురువారం వాషింగ్టన్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాల్గొన్నారు. దీనిపై రమేష్ స్పందించారు. 'అమెరికా, పాకిస్తాన్ మధ్య ప్రేమాయణం నిరంతరాయంగా కొనసాగుతోంది నిన్న వాషింగ్టన్ డీసిలో ఇది మరోసారి ప్రదర్శితమైందన్నారు.

## ఉపాధి కోల్పోతాం- ఫ్లైఓవర్ వద్దు



సూర్యాపేట జిల్లాలోని గౌరెల్లి-కొత్తగూడెం జాతీయ రహదారి పై ప్రధాన పట్టణాల్లో తిరుమలగిరి ఒకటి. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఈ పట్టణంలో చౌరస్తా వాణిజ్య, వ్యాపారాలకు కేంద్ర బిందువు.సూర్యాపేట జిల్లాలోని గౌరెల్లి-కొత్తగూడెం జాతీయ రహదారి(930పీ)పై ప్రధాన పట్టణాల్లో తిరుమలగిరి ఒకటి. నిత్యం వాహనాల చౌరస్తా వాణిజ్య, వ్యాపారాలకు కేంద్ర బిందువు.

## 1.59 లక్షలకు పుత్తడి



గత కొన్ని రోజులుగా తగ్గుముఖం పట్టిన బంగారం, వెండి ధరలు మళ్లీ ప్రియమయ్యాయి. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.850 అధికమై రూ.1.59 లక్షలకు చేరుకున్నది. మరోవైపు, కిలో వెండి రూ.2.64 లక్షల వద్ద స్థిరంగా ఉన్నది.

# చమురు నిక్షేపాల గుర్తింపుకు ఎవరు అనుమతులు ఇచ్చారు

-పంట పొలాల్లోరైతులను అడిగి బోర్లు వేస్తున్నారా!



(అనుమతులు లేకుండా రైతులకు తెలపకుండా పంట పొలాల్లో వేస్తున్న బోరు బావులు...)

దొర్నిపాడు ఫిబ్రవరి 20 పల్లె వెలుగు న్యూస్

దొర్నిపాడు మండలంలోని కిష్టిపాడు గ్రామంలో గత కొద్దిరోజుల నుండి పంట పొలాల్లో చమురు నిక్షేపాలగుర్తింపు కొరకువేస్తున్న బోరుబావులకు ఎవరు అనుమతులు ఇచ్చారు, రైతులను అడిగి వేస్తున్నారా అనే సందేహాలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి, రైతులకు తెలియకుండా బోరుబావులువేస్తు ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు, డీజిల్ ,పెట్రోల్ వంటి చమురు నిక్షేపాల కోసంసర్వే చేస్తున్నట్లు తవ్వకాలు చేస్తున్నవారు చెబుతున్నారు, ఒకవైపు సెనగ పంట కోతలు జరుగుతుండగామరోవైపు బోరు బావులు వేస్తుండడంతోరైతులు ఆందోళన చెందుతున్నారు, కనీసం రైతులకు సమాచారం తెలుపకుండా మా పొలాల్లో బోర్లు వేయడం ఏమిటని రైతులు వారిని ప్రశ్నిస్తున్నారు, ఇప్పటివరకు 15 ,20 చోట్ల సుమారు 100 అడుగుల లోతు బోర్లు వేసినట్లు సమాచారం ఈ విషయమై దొర్నిపాడు తాసిల్దార్ సుభద్రను వివరణ కోరగామా వద్దకు ఓ ఎం జి సిఅధికారులు వచ్చారని విషయం మాకు తెలిపారని బోర్లు వేయడం వల్ల రైతులకు నష్టం ఉండదని వారు మాతో తెలిపారు అన్నారు, ప్రభుత్వం వారికి ఇచ్చిన అనుమతి పత్రాలు చూపించారా మీకు ఒక కాఫీని ఏమైనా ఇచ్చారా అని అడగగా అనుమతి పత్రాలు ఇవ్వలేదు వారు మాతో చెప్పి వెళ్లారు పూర్తి విషయం తెలుసుకొని తెలియజేస్తానన్నారు, రైతులుఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె చెబుతున్నారు.

# గ్రామదేవతల దీవెనలే దేశాభివృద్ధికి పునాది

నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్.



వైభవంగా పాత ముచ్చుమర్రిలో శ్రీ చౌదేశ్వరీదేవి, శ్రీ మశమ్మ, శ్రీ గంగమ్మ నూతన ఆలయాల ప్రతిష్ట.గ్రామదేవతల దీవెనలే దేశాభివృద్ధికి పునాది అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి గ్రామంలో బైరెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో, వేద పండితులు తెలకపల్లి రఘురామ శర్మ పర్యవేక్షణలో వైభవంగా శ్రీ చౌదేశ్వరీదేవీ, శ్రీ మశమ్మ, శ్రీ గంగమ్మ అమ్మవార్ల నూతన ఆలయాలు, విగ్రహాల ప్రతిష్ట నిర్వహించారు. గ్రామ దేవతలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివచరణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి, ఆయన భార్య బైరెడ్డి భారతమ్మ, బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ఆయన భార్య బైరెడ్డి శ్రీలత, కూతురు బైరెడ్డి అనూషా రెడ్డి, కర్నూలు ఎంపీ బస్తిపాడు నాగరాజు తదితరులు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మా గ్రామం ముచ్చుమర్రి, నా నంద్యాల జిల్లా ప్రజలతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రజలు, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని దేశ ప్రజలందరికీ గ్రామ దేవతల ఆశీస్సులు, దీవెనలు ఉండాలనీ ప్రత్యేక పూజలు చేశామన్నారు.

# ఆదర్శ పాఠశాలకు ఆర్టీసీ బస్సులు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 20 :



నంద్యాల ఆర్ టి సి డిపో నుండి బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలకు శుక్రవారం బస్సులను నడిపారు. బండి ఆత్మకూరులో నెల రోజుల నుండి ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో బస్సులు తిరిగెందుకు అంతరాయం ఏర్పడింది. బండి ఆత్మకూరు మండలంలో కడమల కాలువ ఈర్నపాడు లింగాపురం రామాపురం పార్లపల్లె తదితర గ్రామాల నుండి విద్యార్థిని విద్యార్థులు ఆర్టీసీ బస్సులలో ఆదర్శ పాఠశాలకు వస్తూ ఉండేవారు. రోడ్డు నిర్మాణం చేపట్టడం వల్ల ఆర్టీసీ బస్సులు బండి ఆత్మకూరు దర్గా వద్దనే నిలిచిపోయే పరిస్థితి ఉండింది దీనితో పిల్లలు అక్కడి నుండి దాదాపు రెండున్నర కిలోమీటర్ దూరంలో ఉన్న ఆదర్శ పాఠశాలకు నడుచుకుంటూ అవస్థలు పడ్డారు. సిమెంటు రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో శుక్రవారం నాటి నుండి ఆర్టీసీ బస్సులు యధావిధిగా పాఠశాలకు నడిపారు. దీనివల్ల విద్యార్థిని విద్యార్థులు ఎంతో సంబరపడుతున్నారు.

# ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు పరిహారం త్వరితగతిన మంజూరు చేయాలి

జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో






ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పకడ్బందీగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు...శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు కు సంబంధించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జేసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధిత కుటుంబాలకు ఉపాధి, ఇంటి స్థలం, అర్హత కలిగిన ఇతర ప్రయోజనాలను త్వరితగతిన మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు..ఎస్సీ, ఎస్టీ తదితరులపై అత్యాచారాలు జరగకూడదని, అలాంటివి జరిగితే చట్ట ప్రకారం కేసులు బుక్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి నెల ఖచ్చితంగా సివిల్ రైట్ డే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కర్నూలు, పత్తికొండ, ఆదోని ఆర్డీఓ లను ఆదేశించారు... 2013 నుండి 2025 వరకు పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను పోలీసు అధికారులతో సమీక్షించారు..చాలా రోజుల నుంచి పెండింగ్ లో ఉన్న కేసులను కూడా త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారిక అధికారి బి.రాధిక గత సమావేశంలో జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో డివిఎంసి సభ్యులు ప్రస్తావించిన అంశాల పై అధికారులు తీసుకున్న చర్యల గురించి వివరించారు..పారిశుధ్య కార్మికులకి గ్లోవ్స్, ఇతర పరికరాలను అందించండి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం అనంతరం సఫాయి కర్మచారుల సమావేశం నిర్వహించారు. పారిశుధ్య కార్మికులకి గ్లోవ్స్ , ఇతర పరికరాలను అందించాలని జాయింట్ కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.. సమావేశంలో హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారిక అధికారి బి.రాధిక, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# సంపద పునఃపంపిణీతోనే సామాజిక న్యాయం సాధ్యం

రాజ్యాంగ విలువలను మోదీ ప్రభుత్వం కాలరాస్తోంది .

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. రామాంజనేయులు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

దేశంలో కొద్దిమంది కార్పొరేట్ల దగ్గర పోగుపడిన అపారమైన సంపదను పన్నుల ద్వారా సేకరించి, ప్రజలందరికీ పునఃపంపిణీ చేసినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సిద్ధిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. రామాంజనేయులు స్పష్టం చేశారు. అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం కూడలి వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా సామాజిక న్యాయ పోరాట గళం వినిపించింది. సిపిఐ జిల్లా సమితి సభ్యులు డి. శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. రామాంజనేయులు మాట్లాడుతూ..భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశించిన సామజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం నేడు పాలకుల కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల తీవ్రమైన ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గత 12 ఏళ్లుగా ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ, రాజ్యాంగ సంస్థలను తన గుప్పిట్లోకి తీసుకుని గుత్తాధిపత్యం చెలాయిస్తోందని విమర్శించారు. గత ఎన్నికల సమయంలో బీజేపీ నాయకులు ఏకంగా రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రచారం చేయడం వారి కుటిల నీతికి నిదర్శనమని ధ్వజమెత్తారు. రాజ్యాంగ పీఠిక దేశ ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక న్యాయం అందించాలని స్పష్టంగా ప్రకటించినప్పటికీ, నేటికీ దేశంలో కుల, మత, లింగ వివక్షలు కొనసాగడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదలో 46 శాతం కేవలం ఒక్క శాతం మంది బిలియనీర్ల దగ్గరే కేంద్రీకృతమై ఉందని, 10 శాతం మంది దగ్గర 75 శాతం సంపద పోగుపడిందన్నారు. మోదీ ప్రభుత్వం అంటేనే కార్పొరేట్ల ప్రభుత్వమని, అందుకే కార్పొరేట్ పన్నును 35 శాతం నుండి 22 శాతానికి తగ్గించిందని విమర్శించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫకృద్దీన్, ఎస్సీ సెల్ మాలమహానాడు నాయకుడు కడియం సాంబశివుడు, అల్ మేవా సంస్థ గౌరవాధ్యక్షుడు అబులేసు, ఎస్.డి.పి.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇజాస్ లు మాట్లాడుతూ.. సంపద పన్ను, వారసత్వ పన్ను చట్టాలను రద్దు చేయడం ద్వారా పేదలపై భారం మోపి, ధనికులకు రాయితీలు ఇస్తున్నారని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులకు ఏకంగా 20 లక్షల కోట్ల రూపాయల రుణమాఫీలు చేసిన పాలకులు, సామాన్య ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలను మాత్రం 'ఉచితాలు' అంటూ అవహేళన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని విమానాశ్రయాలు, పోర్టులు, గనులు, సహజ వాయువు నిక్షేపాలను కార్పొరేట్లకు కట్టబెట్టడం ద్వారా బీజేపీ ప్రభుత్వం ఎన్నికల నిధులు పొందుతోందని విమర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తోందని, దీనివల్ల గ్రామీణ పేదల బతుకులు చితికిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత విద్యాలయాల్లో గత ఐదేళ్ల కాలంలో కుల వివక్ష కేసులు 118 శాతం పెరగడం దారుణమని, ఇది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సమానత్వానికి పెను ముప్పుగా పరిణమించిందని నేతలు పేర్కొన్నారు. యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ తెచ్చిన సమానత్వ మార్గదర్శకాలను సంఘ్ పరివార్ శక్తులు తెరచాటున అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. సామాజిక న్యాయం కోసం చేసే పోరాటం అంటే కేవలం నినాదాలు చేయడం కాదని, కార్పొరేట్ల దగ్గర




ఉన్న సంపదను పన్నుల రూపంలో సేకరించి సామాన్యుడికి పంచడమేనని వివరించారు. రద్దు చేసిన సంపద పన్ను, వారసత్వ పన్నులను తిరిగి ప్రవేశపెట్టడం ద్వారా దేశానికి వచ్చే 20 లక్షల కోట్ల రూపాయల అదనపు ఆదాయంతో 'జాతీయ సంక్షేమ నిధి'ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అట్టడుగు వర్గాలకు విద్య, వైద్యం, ఉపాధి సమానంగా అందడమే నిజమైన సామాజిక న్యాయమని, అందుకోసం శ్రామిక సంఘాలు, దళిత, బహుజన, మైనారిటీలు ఏకతాటిపైకి వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు. మత విద్వేష రాజకీయాలను తిప్పికొట్టి, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం తాము ఎప్పుడూ ముందుంటామని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ రాముడు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి. సోమన్న, ఎస్సీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నేసే ప్రసాద్, మాల మహానాడు నాయకులు రమేష్, పెరుమాళ్ళ రాముడు, చిన్నయ్య, శేఖర్, నాగరాజు, సిపిఐ నాయకుడు ధనుంజయ్, బీసీ సంఘం నాయకులు తిరుపతి, శేఖర్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పెద్ద మున్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి. హరినాథ్, గిరిజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు తుపాకుల వెంకటేశ్వర్లు, సుంకన్న. తదితరులు పాల్గొన్నారు.

# అశోక మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో




రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక దుపాడులోని అశోక మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో 'ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని' ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. లీలా వెంకట శేషాద్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక న్యాయాన్ని ఆకాంక్షిస్తూ ప్రతి ఏటా ఫిబ్రవరి 20న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. సమాజంలో వేళ్లూనుకున్న పేదరికం, లింగ వివక్ష, నిరుద్యోగం వంటి సమస్యలను పరిష్కరించడంతో పాటు మానవ హక్కుల రక్షణే ఈ రోజు ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. విలువలు, స్వేచ్ఛ, వ్యక్తి గౌరవం మరియు ఆర్థిక పురోభివృద్ధి వంటి ప్రాథమిక అంశాల్లో ఎటువంటి వివక్ష లేకుండా సామాజిక న్యాయం అందరికీ అందేలా చూడాలని పిలుపునిచ్చారు. న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సామాజిక సంస్థలు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ రోజున ప్రత్యేక ప్రచారం నిర్వహిస్తాయని చెప్పారు. విద్యార్థులు సామాజిక న్యాయం, ప్రపంచ పౌరసత్వం మరియు వ్యక్తిగత అభివృద్ధి వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విజేతలకు బహుమతుల ప్రదానం: అనంతరం 'సామాజిక న్యాయం' అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు జిల్లా జడ్జి గారి చేతుల మీదుగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎన్. మగేశ్వరి, డాక్టర్ ఎస్.ఏ. శివకుమార్, అడ్మినిస్ట్రేటర్ దావల్ ఈశ్వర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వలి, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు



# కొలిమిగుండ్ల , అవుకు పోలీసు స్టేషన్ లు ఆకస్మిక తనిఖీ





**రోడ్డు ప్రమాదాలు,సైబర్ క్రైమ్ నేరాలు మహిళల భద్రతపై గ్రామాలలో అవగాహన కల్పించండి**

**రాబోయే ఇంటర్,10 వ తరగతి క్లాస్ పరీక్షలపై ప్రత్యక దృష్టి ఉంచంచండి.**

**శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా విధులు నిర్వహించండి.**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్ల , అవుకు పోలీసు స్టేషన్ లను నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ నేడు ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలు మరియు స్టేషన్ లోని రిషప్షన్ రూమ్, స్టోర్ రూమ్ ,లాకప్ గదులు,రికార్డు రూమ్ మొదలగునవి పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాకోవాలని ఆదేశించారు.పలు రికార్డులు ,పెండింగ్ కేసుల వివరాలు వాటి దర్యాప్తు మరియు పురోగతిపై ఆరాతీశారు.స్టేషన్ లో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాల వివరాలపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికతో విని చట్టపరిదిలో వాటిని పరిష్కరించాలి. అత్యవసర సంఘటనలపై త్వరితగతిన స్పందించి బాదితులకు న్యాయం చేసి ప్రజలలో పోలీసు ప్రతిష్ట పెంచేలా విధులు నిర్వర్తించాలి. పోలీసు స్టేషన్ పరిదిలోని గ్రామాలలో ప్రజా సంబంధాలు మెరుగుపరుచుకొనుట మరియు ఎలాంటి అల్లర్లు,గొడవలు జరుగకుండా గ్రామ సభలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలు,సైబర్ క్రైమ్ నేరాలు మహిళల భద్రతపై అవగాహన కల్పించాలి.ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు.నేర నియంత్రణలో సిసి కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు వివరించాలి. శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.త్వరలో జరగనున్న ఇంటర్ బోర్డు పరీక్షలు మరియు పదవ తరగతి పరీక్షలపై ప్రత్యేక దృష్టి ఉంచాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి,క్షుణ్ణంగా విచారించి నిర్దిష్ట సమయంలో చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. స్టేషన్ నందు 112 టోల్ ఫ్రీ నంబర్ కు ఉపయోగించే ట్యాబ్ లు,వాటిని సిబ్బంది ఉపయోగిస్తున్న పనితీరుపై ఆరా తీసి, బీట్ డ్యూటీలలో పోలీసులు తప్పనిసరిగా ఉపయోగించాలని పలు సూచనలు చేయడం జరిగింది.సిబ్బందితో సమావేశమై వారు నిర్వహించే విధులు, వారికి నియమించబడిన గ్రామాల వివరాలు, అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# చెట్టు కింద జీవితం కుర్చీల్లో నిర్లక్ష్యం

బద్వేల్, ఫిబ్రవరి 20, (పల్లె వెలుగు)

బద్వేలు నియోజకవర్గం గోపవరం మండలం రేకలగుంట. ఒక చెట్టు. ఆ చెట్టు కింద ఎనిమిదేళ్లుగా జీవిస్తున్న ఇద్దరు వృద్ధులు. వారికి ఇల్లు లేదుడ ఆధార్ లేదు రేషన్ లేదు పెన్షన్ లేదు. కానీ ప్రభుత్వం మాత్రం ఉందట వ్యవస్థ ఉందటడ సంక్షేమ పథకాల జాబితా ఉందట! ప్రశ్న ఒకటే ఎనిమిదేళ్లుగా చెట్టు కింద ఉన్న ఈ అన్నాచెల్లెళ్లను ఎవరు చూడలేదు? గ్రామ సచివాలయం ఉంది కదా! వీఆర్ఏ ఉన్నారు కదా! వార్డు సచివాలయ సిబ్బంది ఉన్నారు కదా! ఎంపీడీవో ఉన్నారుడ తహసీల్దార్ ఉన్నారు కలెక్టర్ ఉన్నారు! అయితే ఎనిమిదేళ్లు ఎందుకు వేచిచూడాల్సి వచ్చింది? "మాకు ఆధార్ చేయండిడ మాకు వసతి కల్పించండిడ" అని వృద్ధులు కాళ్లు అరిగేలా ఆఫీసుల చుట్టూ తిరిగారు అంటున్నారు. కానీ ఫైళ్ల మధ్య వారి జీవితం కనబడలేదా? లేదా కుర్చీల్లో కూర్చున్న అధికారులకు చెట్టు కింద ఉన్న మనుషులు కనిపించరా? ప్రజల డబ్బుతో జీతం తీసుకునే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన జీతం ఎవరి డబ్బో ఒక్కసారి ఆలోచించాలి. ఆ జీతం పేదల పన్నుల నుంచే వస్తుంది. అయితే ఆ పేదల బాధ చూసే బాధ్యత ఎవరిది? మంత్రి నారా లోకేష్ దృష్టికి విషయం వెళ్లగానే స్పందన వచ్చింది. ఫిబ్రవరి 20న ఆధార్ నమోదు పూర్తయింది. అంటే ఎనిమిదేళ్లు పని చేయని వ్యవస్థ ఒక ఆదేశంతో ఒక్కరోజులో పని చేసింది! ఇది ప్రశంసించాలా? లేక ప్రశ్నించాలా? మంత్రి చెప్పగానే పని జరిగితే ఇంతకాలం ఎందుకు జరగలేదు?

గ్రామ స్థాయిలో ఉన్న అధికారులు ప్రజల సమస్యలు గుర్తించి పరిష్కరించాల్సిందే. అది వారి విధిడ అది వారి బాధ్యతడ అది వారి ప్రమాణం. మంత్రి చెప్పగానే స్పందనడ ఇదేనా వ్యవస్థ? ఈ దుస్థితిని కాశినాయన మండల టీడీపీ కోఆర్డినేటర్ సోషల్



మీడియా వేదికలో ప్రస్తావించడంతో విషయం మంత్రి నారా లోకేష్ దృష్టికి వెళ్లింది. వెంటనే స్పందన వచ్చింది. జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఫిబ్రవరి 20న ఆధార్ సెంటర్‌లో నమోదు పూర్తయింది. పాలకుడు గుర్తు చేస్తేనే పని చేయాలి అనే భావన వస్తే అది ప్రజాస్వామ్యానికి అవమానం. ఒక ఆధార్ కార్డు లేక ఎనిమిదేళ్లు జీవితం చీకట్లో నెట్టుకొచ్చిన ఇద్దరు వృద్ధులు ఇది కేవలం ఒక కుటుంబ కథ కాదు. ఇది వ్యవస్థ పనితీరుకు అర్థమవుతుంది. ప్రతి గ్రామంలో సర్వేలు జరుగుతున్నాయి అంటారు. ప్రతి ఇంటి డేటా సేకరిస్తున్నాం అంటారు. అయితే చెట్టు కింద ఉన్న ఈ ఇద్దరి పేరు ఎక్కడ మిస్సయ్యింది? నిర్లక్ష్యం అంటే కేవలం పని చేయకపోవడం కాదు. సమస్య కనిపించినా పట్టించుకోకపోవడమే నిజమైన నిర్లక్ష్యం. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎందుకు రావాలి? సేవల కోసం వేడుకోవాల్సిన పరిస్థితి ఎందుకు రావాలి? సంక్షేమం కోసం సోషల్ మీడియా అవసరం ఎందుకు? ప్రభుత్వ ఉద్యోగి అంటే కేవలం హాజరు సైన్ చేసే వ్యక్తి కాదు. ప్రజల సమస్యలు పరిష్కరించే సేవాధికారి. కానీ సేవాధికారి అనే భావన మరిచిపోయి "ఆదేశం వస్తే చేస్తాం" అనే ధోరణి పెరిగితే. ప్రజల విశ్వాసం



దెబ్బతింటుంది. ఈ సంఘటన మనకు చెబుతున్న సత్యం ఒక్కటే వ్యవస్థలో బాధ్యత అనే పదం మళ్లీ గుర్తు చేసుకోవాల్సిన సమయం వచ్చింది. ప్రతి గ్రామంలో ఉన్న అధికారులు ఒక్కసారి చుట్టూ చూసుకోవాలి. ఎక్కడైనా ఇంకో చెట్టు కింద జీవితం పోరాడుతుందా? ఎక్కడైనా ఇంకో నారాయణమ్మ ఆధార్ కోసం ఎదురుచూస్తుందా? మంత్రి స్పందించడం మంచిదే. కానీ ప్రతి సమస్య మంత్రి వరకు వెళ్లాల్సిన అవసరం రాకూడదు. గ్రామ స్థాయిలోనే పరిష్కారం రావాలి. ప్రజల డబ్బుతో జీతం తీసుకుంటున్నాం అంటే ప్రజల పట్ల బాధ్యత కూడా తీసుకోవాలి. ఇది కేవలం విమర్శ కాదు. ఇది హెచ్చరిక కూడా కాదు. ఇది గుర్తు. ప్రభుత్వం అంటే కేవలం భవనం కాదు ప్రజల కోసం పనిచేసే మనుషులు. ఎనిమిదేళ్ల నిరీక్షణకు ముగింపు వచ్చినా ఆ ఎనిమిదేళ్ల మౌనాన్ని మరచిపోలేం. ఇకపై ఇంకో చెట్టు కింద జీవితం ప్రారంభం కాకూడదంటే ప్రతి అధికారి తన బాధ్యతను గుర్తు చేసుకోవాలి. లేకపోతే మంత్రి ఆదేశం వచ్చే వరకు వేచిచూడే వ్యవస్థగా మిగిలిపోతాం. ప్రశ్న ఇప్పటికీ అదే ప్రభుత్వం ప్రజల కోసంనా? లేక ప్రజలు ప్రభుత్వ దృష్టి కోసం వేచి చూడాలా?

# వైభవంగా శ్రీ దేవమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ

**కొడిగట్టని దీపంతలు ది ముడిగట్టిన ఒడినింతలు**

**ఎడ కోరిన ద్వావరలు ది బండారు అమ్మోరులు**

**ముగ్గేసిన కుంకుమలు-దిఉడికించిన కలిబువ్వలు**

**దీవించే గ్రామ దేవత -ది శ్రీ దేవమ్మ దేవి !!!!**

**పోటెత్తిన భక్తులు**

హోళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 20

హిందూ సనాతన ధార్మిక సంప్రదాయాల్లో జానపద, సంప్రదాయాల్లో ఆరాధ్య దేవతలు ధర్మప్రసిద్ధమైనవి. ఈ దైవాలకు బహురూపాలు బహునామాలు ఉన్నాయి. ఈ క్రమంలో దేవతలు ప్రధానంగా ఆరోక్క రూపాల్లో కనిపిస్తుంటారు. ఈ ఆరొక్క రూపాలు కూడా పంచభూతాల నుండి పుట్టుకొచ్చాయి అనేది ప్రాచీన నమ్మకం ! మండలంలోని గజ్జహల్లి గ్రామంలో ఆది పరాశక్తి శ్రీ దేవమ్మ దేవి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా శుక్రవారం నిర్వహించారు.



అమ్మవారికి ప్రత్యేక పూజలో ప్రత్యేక అర్చకుడు వసల్లి సురేంద్ర స్వామి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ పూజలో భాగంగా మధ్యాహ్నం 12-10 గంటలకు వృషభలగ్న విగ్రహానికి పంచామృతాభిషేకం నిర్వహించి శ్రీ దేవమ్మ దేవి విగ్రహాన్ని ప్రతిష్టించి మహా మంగళహారతి ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామంలో భక్తులు అమ్మవారికి పిండి వంటలు తీసుకుని ప్రసాదాన్ని అమ్మవారికి సమర్పించారు. గుడి బియ్యం తీసుకుని





దేవాలయానికి వచ్చి అమ్మవారికి సమర్పించుకోనారు. అమ్మ వారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## ఆరో తరగతి ప్రవేశ పరీక్ష కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**పాఠశాల ప్రిన్సిల్ టీ. మరియాదాస్**




బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (ఫిబ్రవరి 20 ):-



స్థానిక గోరుమానకొండ ఏపీ మోడల్ స్కూల్ ఆరో తరగతి ప్రవేశం కొరకు ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థుల నుంచి దరఖాస్తులుని ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ టి. మరియా దాస్ ఒక ప్రకటనలో తెలియచేశారు. ఫిబ్రవరి 24వ తారీఖు నుంచి విద్యార్థులు తమ దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు . ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ మార్చి 31వ తేదీ. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 12వ తేదీ నాడు గోరుమానుకొండ మోడల్ స్కూల్ నందు నిర్వహించడం జరుగుతుంది. పరీక్ష రాసిన విద్యార్థుల యొక్క ఫలితాలు ఏప్రిల్ 27వ తేదీన ప్రకటించి అదే రోజు మెరిట్ లిస్టు మరియు సెలక్షన్ లిస్ట్ తయారు చేసి మెరిట్ కమ్ రోస్టర్ ప్రకారం విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుంది. కావున మోడల్ స్కూల్ ఆరో తరగతిలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలనుకున్న విద్యార్థులు మీసేవ ద్వారాగాని లేదా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా గాని దరఖాస్తు చేసుకోవచ్చు . పూర్తి సమాచారం కొరకు లేదా అదనపు సమాచారం కొరకు గోరుమానకుండా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఆఫీస్ ని సంప్రదించగలరు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న తాటికొండ బుగ్గరాముడు



పల్లె వెలుగు బండి ఆత్మకూర్.

శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరు మండలం చిన్నదేవలాపురం గ్రామం మజరా బరకల కాలనీ నందు నివాసం ఉంటున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త చిత్తారి మస్తాన్ వారి కుమారుడు చిత్తారి ఈశ్వరయ్య నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశ కార్యక్రమంలో బండి ఆత్మకూరు మండలం యూనిట్ ఇంచార్జి మరియు నంద్యాల 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హిమామ్ హుస్సేన్, వడ్డే నాగేంద్ర,సిరువాటి సుంకన్న,అల్లురయ్య తదితరులు పాల్గొన్నారు.

## 22న విజయవాడలో బిసివై సభను జయప్రదం చేయండి

**-బిసివై రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కంది వరుణ్ కుమార్ యాదవ్ పిలుపు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



విజయవాడలో ఈ నెల 22న నిర్వహించనున్న బిసివై పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కంది వరుణ్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం సమీపంలో వివిధ ప్రజా సంఘాల నాయకులతో కలిసి సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరుణ్ కుమార్ యాదవ్ మరియు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళు గడుస్తున్నా రాజకీయ నాయకులు సామాన్య ప్రజలను చిన్నచూపు చూస్తున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే బోడె రామచంద్ర యాదవ్ బిసివై పార్టీని స్థాపించారని, ఈ పార్టీ ద్వారా బిసి సామాజిక వర్గాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు కూడా రాజకీయ న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడేందుకు ఈ సభ ఒక వేదిక కానుందని, కావున ఉమ్మడి జిల్లాలోని ప్రజలు, నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శేషఫణి, దరూర్ నరేష్, విజయ్ కుమార్, నాగేశ్వరరావు యాదవ్, శివకృష్ణ, బుడగజంగం మనోహర్, ఎన్.కె. జయన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



<u>కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :-</u>

కొలిమిగుండ్ల మండల సమితి ఏఐటియుసి మండల అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ సంఘ సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు మరియు కార్మికులు అనేక ఆర్థిక, సామాజిక సమస్యలు,ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెరుగుతున్న ఇంధన ధరలు, వాహన రుణ భారం, అనారోగ్య సమస్యలు, ప్రమాద బీమా లేమి వంటి కారణాల వల్ల వారి జీవనం కష్టసాధ్యమైందని పేర్కొన్నారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే ఆటో కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఆరోగ్య బీమా సౌకర్యం ప్రమాద బీమా మరియు పరిహారం వృద్ధాప్య పింఛన్ పిల్లల విద్యా సహాయం అత్యవసర ఆర్థిక సాయం. వంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశం ముగిసిన అనంతరం ఈనెల 26 తేదీ నాడు గురువారం జరగబోయే ప్రధమ మండల మహా సభను జయప్రదం చేయాలని పిలుపునియ్యడం జరిగినది. సమావేశంలో, ఆటో యూనియన్ అధ్యక్షుడు చంటి, ఉపాధ్యక్షుడు శ్రీరంగ, కార్యదర్శి కంబగిరి స్వామి, ట్రెజరరీ రాజు, సుబ్రహ్మణ్యం ఆచారి, రామయ్య, సురేష్, పలువురు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొని తమ సమస్యలను వెల్లడించారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## పప్పు శనగ పంట కొనుగోలు కేంద్రం ప్రారంభం

<u>సి బెళగల్ పల్లెవెలుగు ఫిబ్రవరి 20</u>



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా శనగ రైతుల నుండి మద్దతు ధరతో పంటను కొనుగోలు చేసే ప్రక్రియ ప్రారంభించిందని సి.బెళగల్ మండలంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి జీ. మల్లేష్ కుమార్ రైతులకు రబీ సీజన్లో సాగు చేసినటువంటి శనగ పంట కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని వ్యవసాయ అధికారి ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు. కావున శనగ పంట వేసిన రైతులు సి బెళగల్ మండలంలో ఇప్పటి వరకు 637 మంది రైతులు 840 ఎకరాల విస్తీర్ణంలో శనగ పంట సాగు చేశారని తెలియజేశారు. అదేవిధంగా శనగలను ప్రభుత్వమునకు మద్దతు ధరకు అమ్మదలుచుకునేవారు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్ర ఇన్చార్జిల వద్ద తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ అధికారి సూచించారు. ప్రభుత్వము శనగ పంట ఒక క్వింటంనకు 5875/- రూపాయల చొప్పున కొనుగోలు చేస్తుందని అదేవిధంగా శనగ విత్తనాలను ఒక ఎకరమునకు 10 క్వింటాళ్లు కొనుగోలు చేస్తుందని తెలియజేశారు. బయట మార్కెట్ నందు 5,200/- చొప్పున కొనుగోలు చేస్తుందని, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ ద్వారా 5875/- రూపాయలకు చొప్పున కొనుగోలు చేస్తుంది కావున ఈ అవకాశాన్ని వేసినటువంటి రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శనగ పంట కొనుగోలు కేంద్రాలు మండలంలోని సి బెలగల్ మరియు పోలకల్ గ్రామాలలో నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా రైతులు ఇంకా ఎవరైనా (ఫార్మర్ రిజిస్ట్రీ) రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకొని వారు కచ్చితంగా ఈ యొక్క రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలని తెలియజేశారు .ఈ సంఖ్యను నమోదు చేసుకొని రైతులు ఎవరైనా ఉన్నట్లయితే వారు వెంటనే తమ గ్రామంలోని రైతు సేవ కేంద్ర ఇన్చార్జిలను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ రైతు విశిష్ట సంఖ్య కలిగి ఉంటేనే ప్రభుత్వం నుంచి వచ్చేటువంటి సంక్షేమ పథకాలు పీఎం కిసాన్ లేదా అన్నదాత సుఖీభవ మరియు ఇతర వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వ్యవసాయ అధికారి తెలియజేశారు. కావున రైతులు శనగ పంట అమదల్చుకునేవారు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్ర ఇన్చార్జిలను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా తయారు చేయండి ఎంపీడీవో

<u>సి బెళగల్ పల్లెవెలుగు ఫిబ్రవరి 20</u>



సి బెలగల్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాణమ్మ మరియు డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా ,గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా తయారు చేయుటకు చర్యలు తీసుకోవాలని సి.బెళగల్ మండలంలోని పంచాయతీ అభివృద్ధి అధికారులకు సూచించారు.

# ఆంజనేయ స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన







**నూతన కళాశా ప్రతిష్ఠాపన**

**హనుమాన్ నామస్మరణతో మార్మోగిన గజ్జహళ్లి**

**ఆలయ దాత గజ్జహళ్లి హనుమంత రెడ్డి**

గజ్జహళ్లిలో దాతలు గజ్జహళ్లి హనుమంత రెడ్డి, భక్తుల సహాయంతో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి శిలా ఆలయం లో శుక్రవారం గజ్జిహళ్లి తిమ్మారెడ్డి, గజ్జెహళ్లి శ్రీనివాస్ రెడ్డి, గజ్జెహళ్లిహనుమంత రెడ్డి ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి పునః విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం, ఆలయ నూతన గోపురానికి నూతన కళాశా ప్రతిష్టాపన, ఆలయ ఆవరణంలో నూతన ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. వేద పండితుడు జెకె నరసింహ చార్, పురోహితులచే ఉదయం 9 గంటలకు ధర్నా దృష్టి, దేవతలకు కుంబాభిషేకం ఆంజనేయ స్వామి పునః విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు తోపాటు నూతన గోపురానికి 10 గంటలకు నూతన కలశం తో పాటు ఆలయ ఆవరణంలో దురస్తంభాన్ని భక్తుల జయ జయ జనుల మధ్య ఘనంగా ప్రతిష్టాపించారు. ఉదయం 11:21 నిమిషాలకు కూష్మాండ బలి పూజలు జరిగాయి. మహా నైవేద్యం మహా మంగళం హారతి కార్యక్రమాలు జరి గాయి. భక్తులకు వేద పండితుడు జేకే నరసింహ ఆచార్ తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఆంజనేయ స్వామి నూతన విగ్రహ పునః ప్రతిష్టాపనతో పాటు నూతన కలస, నూతన ధ్వజస్తంభ కార్యక్రమం బీరప్ప డోలు, హరే శ్రీనివాస భజన సంగం చే రామకీర్తనలు, శ్రీరామ భజనలు, కోలాటాల తో వైభవంగా జరిగింది. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులతో ఆంజనేయ స్వామి ఆలయం కిటకిటలాడింది. భారీ క్రేన్ సహాయం తో ధ్వజస్తంభాన్ని బహు చక్కగా ప్రతిష్టాపించారు. జై జై శ్రీరామ్, రామ్ రామ్ సత్య హై, గోవిందా గోవిందా నామస్మరణం భక్తుల నినాదాలతో మార్మోగింది. ఆంజనేయ స్వామి పూనాహ విగ్రహ ప్రతిష్టాపన, నూతన కలస ప్రతిష్టాపన, నూతన దూదస్తంభ ప్రతిష్టాపన గ్రామంలో కన్నుల పండుపండుగ గా



జరిగింది. స్వామివారి ఆలయాన్ని రంగురంగుల దీపాలతో అలంకరించారు. భక్తులు స్వామి వారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గజ్జహళ్లి తిమ్మారెడ్డి, గజ్జెహళ్లి శ్రీనివాసరెడ్డి, గజ్జహళ్లి హనుమంత్ రెడ్డి, గజ్జహళ్లి రామ్మోహన్ రెడ్డి, గజ్జిహళ్లి శివ ప్రకాష్ రెడ్డి, గజ్వేల్లి రాఘవేంద్ర రెడ్డి, గజ్జెహళ్లి సాయి కిరణ్ కుమార్ రెడ్డి, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

**మార్చి 16వ తేది నుండి ఏప్రిల్ 1వ తేది వరకు పరీక్షలు.**

**పరీక్ష సమయం ఉ.9:30 గం.ల నుంచి మ.12:45 గం.ల వరకు.**

**జిల్లాలో 130 పరీక్షా కేంద్రాల్లో నిర్వహణ.**

**జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్.**

<u>పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.</u>





పదవ తరగతి పరీక్షలు నిర్వహణ పకడ్బందీగా నిర్వహించి ఎటువంటి ఇబ్బందులకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం డిఆర్ఓ ఛాంబర్ లో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై డిఆర్ఓ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిఈఓ జనార్దన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సిఐ సూర్యమౌళి, జిల్లా ఖజానా అధికారి లక్ష్మీదేవి, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ మాట్లాడుతూ మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 01వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అందుకు జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు 18,510 మంది, వొకేషనల్ విద్యార్థులు 6,268 మంది, ప్రైవేటు విద్యార్థులు 257 మంది మొత్తంగా 25,035 మంది విద్యార్థులు సజావుగా నిర్వహించడానికి 130 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతోందన్నారు. పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో అన్ని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్‌ను అమలు చేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్‌లకు డిప్యూటీ తహశీల్దార్లను కేటాయించాలని డీఆర్ఓ ఆదేశించారు. జిల్లాలోని పరీక్షా కేంద్రాల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించడం జరగదన్నారు. పరీక్షా నిర్వహణ సమయంలో ఎటువంటి ఇబ్బంది తలెత్తిన తక్షణమే సంబంధిత సిబ్బంది పరిష్కరించేలా డిఈఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్:9515185150 ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టి త్రాగు నీరు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను డిఆర్ఓ సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల్లో తగినంత లైటింగ్ కల్పించాలన్నారు. మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. అదే విధంగా పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసిఉంచేలా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులు ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సమయానికి చేరుకునేలా ఆర్టీసీ బస్సు సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు ముగిసిన వెంటనే సమాధాన పత్రాలను తగిన భద్రతతో పోస్టల్ కార్యాలయాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని పోస్టల్ శాఖ అధికారులను ఆదేశించారు.

# తిమ్మాపురం మోడల్ స్కూల్లో 6 తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు

**ప్రిన్సిపల్ కే. లక్ష్మణ రావు**

<u>మహానంది, పల్లె వెలుగు</u>





మహానంది మండల తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో ఆరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ప్రక్రియ మొదలైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ కే. లక్ష్మణ రావు ఒక ప్రకటనలో తెలిపారు. శు క్రవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ప్రవేశాలకు సంబంధించి, వివరాలు విడుదల చేసినట్లు తెలిపారు. ఈనెల 23వ తేదీ నుంచి, మార్చి 31వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మొదలైనట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష తేదీ 20 ఏప్రిల్ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందన్నారు. పరీక్ష ఫీజు ,ఓసి, బిసి లకు రూ.200, ఎస్సీ, ఎస్టీలకు రూ.125 ఉంటుందని తెలిపారు. 2024-25, 2025-26 విద్యా సంవత్సరంలో 4,5 తరగతుల్లో చదివి ప్రమోషన్ కు అర్హత కలిగి ఉండాలని,ఓసి, బీసీ విద్యార్థులు 1 సెప్టెంబర్ 2014 నుంచి 31 ఆగస్టు 2016 మధ్య జన్మించి ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టి విద్యార్థులు 1 సెప్టెంబర్ 2012 తేదీ నుండి 31 ఆగస్టు 2016 తేదీ మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు వెబ్సైట్ల నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.పూర్తి వివరాలకు ఆదర్శ పాఠశాల 9492406058, 9502429106 చరవాణి నెంబర్లను సంప్రదించాలన్నారు.

# ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలి

<u>వెల్దండ ఫిబ్రవరి 20 ప్రతినిధి రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక):</u>




వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఎల్లమ్మ దేవి ఆలయానికి దాతలు సహకరించి విరాళాలు అందజేయాలని కమిటీ సభ్యులు కోరారు. గతంలో వెల్దండ మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి దేవాలయ నిర్మాణానికి రెండు విడతలుగా రూ.3 లక్షల రూపాయలు విరాళం అందజేశారని తెలిపారు. ఇంకా భక్తులందరూ పెద్ద మొత్తంలో విరాళాలు సమకూరిస్తే గుడి త్వరలోనే పూర్తి అవుతుందని అన్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఈ దేవాలయం నిర్మాణం గత 25 సంవత్సరాల క్రితం మొదలై నేటికీ పూర్తవ్వకపోవడం తో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

# సైబర్ నేరాలు,మహిళల భద్రత పై అవగాహన



ముగతి గ్రామాన్ని సందర్శించిన డి ఎస్పీ భార్గవి-ఎస్సై తిమ్మారెడ్డి,





నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 20

నందవరం జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి,నందవరం ఎస్ఐ తిమ్మారెడ్డి వారి సిబ్బందితో కలిసి ముగతి గ్రామాన్ని సందర్శించారు.గ్రామస్తులను ఉదేశించి వారు మాట్లాడుతూ మహిళల భద్రత,రోడ్డు భద్రత మరియు సైబర్ క్రైమ్ లపై చైతన్యం గురించి తెలిపారు.ముఖ్యంగా మహిళలపై జరిగే నేరాలు గురించి మహిళా భద్రత గురించి వారి కోసం ప్రత్యేకంగా ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించి,మహిళల భద్రత పట్ల అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని చిన్నచిన్న విషయాలకు ఆవేశాలు లోను కాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలాని సమస్యలు ఉంటే తమను ఆశ్రయించాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్,టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ భార్గవ్ యాదవ్,టిడిపి గ్రామ అధ్యక్షులు గుగ్గిరి నరసింహులు,గొర్రెల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి,ఎపి మోడల్ స్కూల్ చైర్మన్ రవి గౌడ్,ఫీల్డ్ అసిస్టెంట్ కడుబూరి,తాయన్న,వార్డు మెంబర్ నాగరాజు,అగ్బర్ బాషా,చాకలి రామకృష్ణ,టైలర్ సోమేశ్,మంత్రికి రాజు,దమ్మిడి సోమేశ్,వెంకటేష్ గౌడ్,వినోద్ గౌడ్,సురేష్ గౌడ్,రంగన్న,ఈరన్న,విశ్వనాథ్,నాగరాజు,గ్రామ మహిళలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి వైభవంగా వడిబియ్యం కార్యక్రమం







చాగలమర్రి పల్లె వెలుగు:

నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి శుక్రవారం సందర్భంగా విశేష పూజలు జరిపించారు.ఆలయ పూజారి రాధాకృష్ణ ఆధ్వర్యములో అమ్మవారికి దశ దీప హారతులు ఇచ్చారు.ఆలయం చుట్టూ అమ్మవారి రథ సేవ నిర్వహించారు.మహిళల ఆధ్వర్యములో అమ్మవారికి వడిబియ్యం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఉభయదారులుగా మాలేపాటి సత్యనారాయణ సతీమణి పద్మావతి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ ,ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు , కమిటీ సభ్యులు , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి ఎస్సై రాజకులయప్ప

గూడూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 20

గూడూరు లోనిఎస్సీ కాలనిలో అవగాహన కార్యక్రమం కోడుమూరు సీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన గూడూరు ఎస్సై రాజకులయప్ప నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కోడుమూరు సీఐ తబ్రేజ్ సూచించారు.శుక్రవారం గూడూరు మండలంలోని ఎస్సీ కాలనీలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల వాడకాన్ని అరికట్టే చర్యలపై గ్రామస్థులకు విలువైన సూచనలు అందించారు.ఓటీపీలు, వ్యక్తిగత సమాచారం ఎవరికీ చెప్పొద్దు.చరవాణి, ఇంటర్నెట్ వాడకం పెరుగుతున్న క్రమంలో పలు విధాలుగా నేరాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. బ్యాంక్ అకౌంట్స్, ఓటీపీలు, వ్యక్తిగత డేటా గుర్తు తెలియని నంబర్లకు పంపటం, లింక్లు క్లిక్ చేయటం వలన చాలామంది మోసపోతున్నారని



హెచ్చరించారు. ఈ తరహా మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సైబర్ నేరం జరిగిన వెంటనే ఫిర్యాదు చేయాలి.సైబర్ నేరాలు జరిగిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా 1930 నంబర్కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఏ తప్పు జరిగినా తొందరగా స్పందిస్తే తప్పులను అరికట్టటం సులభమవుతుందని పేర్కొన్నారు. ఎస్సై రాజకులయప్ప మాట్లాడుతూ ..మాదకద్రవ్యాలపై గట్టి చర్యలు..అక్రమంగా మద్యం, గంజాయి విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని



స్పష్టం చేశారు. ఎవరికైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. యువతను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచాలన్నదే పోలీసుల లక్ష్యమని తెలిపారు. సమాజాన్ని మత్తు పదార్థాల నుంచి రక్షించేందుకు పోలీసులు, కాకుండా ప్రజల సహకారం కూడా అవసరమని, గ్రామస్థులు తమ కుటుంబాలను, సమాజాన్ని రక్షించడంలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మెడికవర్‌లో 'అడ్వాన్స్‌డ్ పెయిన్ మేనేజ్‌మెంట్ క్లినిక్' ప్రారంభం

పల్లె వెలుగు ఫిబ్రవరి 20 :

దీర్ఘకాలిక నొప్పులతో బాధపడుతున్న రోగులకు ప్రత్యేక చికిత్సలు అందించేందుకు మెడికవర్ హాస్పిటల్‌లో 'అడ్వాన్స్‌డ్ పెయిన్ మేనేజ్‌మెంట్' క్లినిక్‌ను ప్రారంభించారు. దీర్ఘకాలిక నొప్పులతో బాధపడుతున్న రోగులకు ప్రత్యేక చికిత్సలు అందించేందుకు మెడికవర్ హాస్పిటల్‌లో 'అడ్వాన్స్‌డ్ పెయిన్ మేనేజ్‌మెంట్' క్లినిక్‌ను ప్రారంభించారు. వెన్ను నొప్పి, నరాల నొప్పి, మోకాళ్లప్పి, క్యాన్సర్‌కు సంబంధించిన నొప్పులతో బాధపడుతున్నవారికి ఈ క్లినిక్‌లో ప్రత్యేక వైద్యం అందిస్తామని క్లినిక్ స్పెషలిస్ట్ పెయిన్ ఫిజిషియన్ డాక్టర్ వాసు ప్రకాష్, కన్సల్టెంట్ క్రిటికల్‌కేర్ వైద్యులు దీపక్ తెలిపారు. ప్రతి రోగిని సమగ్రంగా పరిశీలించి, వారి పరిస్థితికి అనుగుణంగా వ్యక్తిగతీకరించిన చికిత్స ప్రణాళికను రూపొందిస్తామని, అవసరమైతే సంబంధిత స్పెషాలిటీ విభాగాల సహకారంతో చికిత్స చేస్తామని క్లినిక్ స్పెషలిస్ట్ పెయిన్ ఫిజిషియన్ డాక్టర్ వాసు ప్రకాష్, కన్సల్టెంట్ క్రిటికల్‌కేర్ వైద్యులు దీపక్





తెలిపారు. ఈ క్లినిక్ లో తీవ్రమైన వెన్ను నప్పి, చేతులు లేదా కాళ్లకు వ్యాపించే నరాల నొప్పి, వెన్నెముక సమస్యల వల్ల సంభవించే.. మొద్దుబారడం లేదా బలహీనత, దీర్ఘకాలిక మోకాళ్ల నొప్పి, క్యాన్సర్‌కు సంబంధించిన నొప్పులకు చికిత్స అందిస్తాని చెప్పారు. క్యాన్సర్ నొప్పితో బాధపడుతున్న రోగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి పెయిన్, ప్యాలియేటివ్ మెడిసిన్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని వారు వెల్లడించారు. శస్త్రచికిత్సకు అనుకూలం కానీ రోగులు, శస్త్రచికిత్స చేయించు కోవాలనుకునేవారు, ఇప్పటికే శస్త్రచికిత్స చేయించుకున్నా నొప్పితో బాధపడుతున్నవారు, క్యాన్సర్ నొప్పికి సహాయక చికిత్స అవసరమైన రోగులకు ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. కాళ్లకు వ్యాపించే నరాల నొప్పి, వెన్నెముక సమస్యల వల్ల సంభవించే.. మొద్దుబారడం లేదా బలహీనత, దీర్ఘకాలిక మోకాళ్ల నొప్పి, క్యాన్సర్‌కు సంబంధించిన నొప్పులకు చికిత్స అందిస్తాని చెప్పారు. క్యాన్సర్ నొప్పితో బాధపడుతున్న రోగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి పెయిన్, ప్యాలియేటివ్ మెడిసిన్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని వారు వెల్లడించారు. శస్త్రచికిత్సకు అనుకూలం కానీ రోగులు, శస్త్రచికిత్స చేయించు కోవాలనుకునేవారు, ఇప్పటికే శస్త్రచికిత్స చేయించుకున్నా నొప్పితో ఈ క్లినిక్‌లో అడ్వాన్స్‌డ్ నాన్-సర్జికల్, మినిమల్లీ ఇన్వేసివ్ విధానాలు, ముఖ్యంగా రేడియోఫ్రీక్వెన్సీ ఆబ్లేషన్ వంటి ఆధునిక చికిత్సలు, సమగ్ర పెయిన్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా అందిస్తామని క్లినిక్ స్పెషలిస్ట్ పెయిన్ ఫిజిషియన్ డాక్టర్ వాసు ప్రకాష్, కన్సల్టెంట్ క్రిటికల్‌కేర్ వైద్యులు దీపక్ తెలిపారు.

## ఓర్వకల్లులో మహిళ అదృశ్యం: ఆచూకీ తెలిస్తే తెలపండి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



స్థానిక మండల కేంద్రానికి చెందిన కటిక అమీనా బీ (44) అనే మహిళ గత కొన్ని రోజులుగా కనిపించకుండా పోయినట్లు ఓర్వకల్లు ఎస్ఐ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. కటిక అమీనా బీ భర్త మహబూబ్ భాషా ఐదేళ్ల క్రితం అనారోగ్యంతో మరణించారు. అప్పటి నుండి ఆమె తన కుమారుడు బాడేసా వలీతో కలిసి ఉంటున్నారు. అయితే కుమారుడు విద్యుత్ షాక్‌కు గురై మాట పడిపోవడం, భర్త మరణం వంటి కారణాలతో అమీనా బీ తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయ్యారు. దీనిపై కుటుంబ సభ్యులు వైద్యం చేయించినప్పటికీ ఆమె ఆరోగ్యం కుదుటపడలేదు. ఈ క్రమంలో ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని వక్తున ఆమె కర్నూలు వెళ్లే ఆటో ఎక్కి వెళ్లారు. అప్పటి నుండి ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన బంధువు కటిక అబ్దుల్ మాలిక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గుర్తుపడితే సమాచారం ఇవ్వండి: ఫోటోలో ఉన్న మహిళ ఆచూకీ తెలిసిన వారు వెంటనే ఓర్వకల్లు పోలీస్ స్టేషన్‌లో గానీ లేదా స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

## 6వ తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

రుద్రవరం.పల్లె వెలుగు :



మండల కేంద్రం రుద్రవరంలోని ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో 202627 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఇందుకు సంబంధించిన వివరాలను విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. 23-02-2026 నుండి 31-03-2026 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ముఖ్య తేదీలు: దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: 23 ఫిబ్రవరి 2026 దరఖాస్తు చివరి తేదీ: 31 మార్చి 2026 ప్రవేశ పరీక్ష తేదీ: 12 ఏప్రిల్ 2026 (ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు) పరీక్ష ఫీజు: ఓసి, బిసి: రూ. 200/- ఎస్సీ, ఎస్టీ: రూ. 125/- అర్హతలు: 202425, 202526 విద్యా సంవత్సరాల్లో 4వ, 5వ తరగతులు చదివి ప్రమోషన్‌కు అర్హత కలిగి ఉండాలి. ఓసి, బిసి విద్యార్థులు: 1 సెప్టెంబర్ 2014 నుండి 31 ఆగస్టు 2016 మధ్య జన్మించి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు: 1 సెప్టెంబర్ 2012 నుండి 31 ఆగస్టు 2016 మధ్య జన్మించి ఉండాలి. ఆసక్తి గల విద్యార్థులు. లేదా వెబ్‌సైట్ల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అదనపు సమాచారం మరియు సహాయం కోసం రుద్రవరం మండలంలోని ఆదర్శ పాఠశాలను 9849215838, 9052577016 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## నూతన వధూవరు లను ఆశీర్వదించిన టిడిపి నాయకులు

పల్లె వెలుగు -ప్యాపిలి



ప్యాపిలి లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో జరిగిన టిడిపి నాయకులు సిబిల్లి రాజు కుమార్తె వివాహ వేడుకకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఖాజాపీర్, వెంకటేష్, ఎస్కే వలి, రమేష్, మధు ఈ శుభకార్యానికి విచ్చేసిన నేతలు నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌కు చేరుకున్న టిడిపి నాయకులకు సిబిల్లి రాజు ఆహ్వానించారు. పెళ్లి వేడుకలో పాల్గొన్న నాయకులు వధూవరులతో కలిసి ఫోటోలు దిగి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య, మనోహర్, రాజు పాల్గొన్నారు.

## బండి ఆత్మకూరులో పిడి సూర్యనారాయణ

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 20 :



నంద్యాల జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ శుక్రవారం బండి ఆత్మకూరు మండలాన్ని సందర్శించారు. ఉపాధి హామీ సిబ్బందితో క్లోజర్ ఆఫ్ వర్క్స్ పైన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సిమెంట్ రోడ్లు గోకులం షెడ్లు క్యాటిల్ షెడ్లకు సంబంధించి నిర్మాణాలు వెంటనే సిస్టంలో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ పద్ధతి మార్చి లోపల జరగాలని లేకుంటే పేమెంట్లు నిలిచిపోతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ వసుధ, ఎంపీడీవో గాయత్రి, టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ పిఓలు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు బైకు ఢీ...ఒకరు మృతి



**పాణ్యం ఫిబ్రవరి 20 పల్లె వెలుగు:** మండలం పరిధిలోని ఆలమూరు గ్రామ సమీపంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీ కొన్న సంఘటనలో ఆవుల మహేష్ (40) మృతి చెందాడు.ప్రొద్దుటూరు పట్టణం దొరసాని పల్లె గ్రామానికి చెందిన వ్యక్తిగా స్థానిక పోలీసులు గుర్తించారు.మృతుడు ఆవుల మహేష్ పాణ్యం ఇందిరా చెంచు కాలనీలో ఉన్న సుంకులమ్మ అమ్మవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో ఆలమూరు గ్రామం వద్ద బనగానపల్లె నుండి పాణ్యం వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు,బైకును ఢీకొనడంతో ఈ ప్రమాద సంఘటన చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మందజావలి ఐపీఎస్ సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద ఘటన పై ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు.

# ఓటమి భయంతోనే ఎంపీటీసీ, జెడ్పిటిసి వ్యవస్థ రద్దు ఆలోచన

**బీఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు పోలే అశోక్**

**వెల్దండ ఫిబ్రవరి 20 (పల్లె వెలుగు దినపత్రిక):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల తీరును ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని బారాస మండల యువ నాయకులు పోలే అశోక్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సహకార సంఘాల పదవీ కాలం, ఎంపీటీసీ, జెడ్పిటిసిల పదవీకాలం ముగిసి దాదాపు 20 నెలలు గడుస్తున్నా.. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఓడిపోతామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించలేక.. భయంతోనే ఆ ఎన్నికల వ్యవస్థను రద్దు చేయాలని ఆలోచిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు నిర్వహించి ప్రజల చేత నాయకులు ఎన్నుకోబడాలే కానీ.. అన్ని పదవులను నామినేటెడ్ పోస్ట్ చేస్తామంటే ఎలాగా అని ప్రశ్నించారు. ఇదే ఆలోచనను కేంద్ర ప్రభుత్వం ఆలోచించి.. ఎమ్మెల్యేలను, ఎంపీలను ముఖ్యమంత్రిని ఎన్నుకునే విధానాన్ని కేంద్ర ప్రభుత్వాలు నామినేటెడ్ చేస్తే అప్పుడు రాజకీయాలు సందిగ్ధంలో పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో పదవులు ,పదవుల వికేంద్రీకరణ జరగాలి తప్పా.. ఏకీకృత ఏక కేంద్రంగా ఆలోచించకూడదని అన్నారు. ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో సింగిల్ విండో, ఎంపీటీసీ మరియు జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ వ్యక్తం చేశారు.



# నూతన గ్రామపంచాయతీ పాలకవర్గంతో సమావేశం

**-15వ ఆర్థిక ప్రణాళిక నిధులు తో ఆమోదం పొందిన పనులు చేపట్టాలి.**

**-ఐదు రోజుల శిక్షణా తరగతులకు విధిగా హాజరు కావాలి**

**-అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు.**

**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20** ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని, పాత్రా పురం రైతు వేదిక లో శుక్రవారం సర్పంచ్ లకు,ఉప సర్పంచ్ లకు, వార్డు సభ్యుల కు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో ఆమోదం పొందిన వివిధ పనులను చేపట్టాలని, 15వ ఆర్థిక ప్రణాళిక నిధులు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అభివృద్ధి పనులకు ఖర్చు చేయాలని సూచించారు. వార్డు .సర్పంచ్ లు అందరూ తమ విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి అని, సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు పరస్పర సహకారం తో గ్రామాల అభివృద్ధి కి తోడ్పాటు అందించాలని సూచించారు.15 వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అయ్యాయి అని, అవి గ్రామ పంచాయతీల ఖాతాలో జమ చేయడం జరిగింది అని, అవి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తే నే, 16 వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. సిగ్నేచర్ డిజిటల్ కి సర్పంచులు వద్దనే ఉండాలని, తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల వద్ద డిజిటల్ కీ ఉంచవద్దని సమావేశంలో ఆదేశించారు. సర్పంచ్ లు సిగ్నేచర్ డిజిటల్ కీ విషయం లో భాధ్యత పూర్తి గా మీదే అని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. మేడారం జాతర సందర్భంగా కొన్ని మండలాల సర్పంచ్లకు శిక్షణ తరగతులు వాయిదా పడ్డాయని, తిరిగి ఈనెల 21వ తేదీ నుండి తాడ్వాయి లోని ప్రభుత్వ భవనాల్లో ఐదు రోజులు పాటు శిక్షణ తరగతులు సర్పంచులకు ఉంటాయని, భోజన వసతి సౌకర్యం ఉంటుందని తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. శిక్షణ తరగతులు హాజరుకాని సర్పంచ్ల లకు హైదరాబాదులో శిక్షణ ఉంటుందని తెలిపారు. మండలాల్లోని ఉపసర్పంచ్ లకు, వార్డ్ సభ్యులకు, శిక్షణ అవగాహన సమావేశాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, వివిధ శాఖలజిల్లా అధికారులు, తహశీల్దార్ వేణు గోపాల్,మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జిమ్మీ లాల్, ఇరిగేషన్ అధికారులు, పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై క్షేత్ర స్థాయిలో పరిశీలన రాబోయే గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సంపత్ రావు శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మండల పరిధిలోని రామచంద్రపురం పంచాయతీ గోదావరి తీర ప్రాంతంలో, గతంలో నిర్మించిన పుష్కర ఘాట్ ను పరిశీలించారు. పుష్కరాలకు హాజరయ్యే భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా వివిధ అభివృద్ధి అంచనాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.గ్రామస్తులు, పుష్కర ఘాట్ చుట్టు ప్రక్కల వివిధ సమస్యల పై విన్నవించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తాసిల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో జమ్మిలాల్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, సబ్ ఇన్స్పెక్టర్ కొప్పుల తిరుపతిరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.







# రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట :కేసీ కెనాల్ చైర్మన్



**మహానంది, పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని నంద్యాల కేసి కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి చోరవతో మంజూరు చేసిన రూ.36 లక్షల వ్యయంతో నూతనంగానిర్మించ తలపెట్టిన హెల్త్ సెంటర్ కు భూమిపూజచేసి పనులు ప్రారంభించారు. బన్నూరు రామలింగారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తు,గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడానికి ఆరోగ్యకేంద్రాలను నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుడ్డారెడ్డియశస్విని, తహశీల్దార్ రమాదేవి, టీడీపీ నాయకులు జిల్లాఉపాధ్యకులు శ్యామల జనార్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ కంచర్ల శివయ్య, మండల క్లస్టర్ ఇంచార్జీ మౌళిశ్వర రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మారెడ్డి కుమారి, తేదేపా నాయకులు మారెడ్డి సుబ్రమణ్యం, రామచంద్రుడు, మాజీ మండల అధ్యక్షుడు ఉల్లిమధు, సర్పంచ్ కందులవరలక్ష్మమ్మ,కందుల భూపాల్, పెద్ద బుజ్జి, మారెడ్డి వెంకటేశ్వర్లు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


# సర్వే చేపట్టిన రైతులకు నష్ట పరిహారం వెంటనే అందజేయాలి

**ఎంసిపిఐయు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత.**

**కేసముద్రం, ఫిబ్రవరి 20** :కేసముద్రం మండలం ఎంసిపిఐయు ఆధ్వర్యంలో శుక్రవారం ఏఈఓ మంగ శ్రీనివాస్ కు గత సంవత్సరం ఖరీఫ్ సీజన్లో వరదలు వచ్చి పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం డబ్బులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ గత 2025 సంవత్సరంలో ఖరీఫ్ లో పంటలప్పుడు విపరీతమైన వరదలు రావడం మూలంగా రైతుల పంటలు దెబ్బతిన్న పంట నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో వ్యవసాయ అధికారులు సర్వేలు నిర్వహించారు. కానీ ప్రభుత్వం సర్వే చేయించి కాలం గడిచిపోతున్నా, ఇప్పటి వరకు పంట నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం కింద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వలేదని, ఇప్పటికైనా నష్టపోయిన రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే నష్టపరిహారాన్ని రైతుల ఖాతాలలో జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయాన్ని వ్యవసాయ అధికారుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి వినతి పత్రం ద్వారా తీసుకొస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే దశలవారీగా పోరాటాలు చేపడతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపిఐయు మండల సహాయ కార్యదర్శి బొల్లోజు రామ్మోహన చారి, ఏఐసీటియు కార్మిక సంఘం నాయకులు మాచర్ల వెంకన్న, కంచ అశోక్, ఎస్సల్ల రవి తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలో పాల్గొన్న కోట్ల సుజాతమ్మ



**పల్లె వెలుగు -ప్యాపిలి**

ప్యాపిలి లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన సిబిల్లి రాజు కుమార్తె వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకురాలు కోట్ల సుజాతమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివాహ వేడుకకు విచ్చేసిన ఆమెకు సిబిల్లి రాజు మరియు కుటుంబ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం కోట్ల సుజాతమ్మ నూతన వధూవరులను అక్షింతలు వేసి, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, అన్యోన్యంగా వర్థిల్లాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబిల్లి రాజు కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, వివాహ బంధంతో ఒక్కటైన నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ వేడుకలో ఖాజాపీర్,శ్రీనివాసులు,రాంమోహన్,ఎస్కె వలి,వెంకటేష్,రమేష్,బాలకృష్ణ పాల్గొన్నారు.

# కర్రే గుట్టలు, పాముమూరు కొండలపై ఐ ఈ డి బాంబు పేలుడు





**కూంబింగ్ లో పాల్గొన్న సీఆర్పీఎఫ్ జవాన్ కు తీవ్ర గాయాలు.**

**అత్యవసర వైద్యం కోసం హెలికాప్టర్ ద్వారా తరలింపు.**

**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20** ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల సరిహద్దు చత్తీస్గడ్ అటవీ ప్రాంతంలో కగార్ ఆపరేషన్ సందర్భంగా, కూంబింగ్ నిర్వహిస్తున్న సిఆర్పిఎఫ్ జవాన్ లు మావోయిస్టు లు అమర్చిన ఐ ఈ డి బాంబూ పేలటంతో, ఒక జవాన్ తీవ్రంగాయపడ్డాడు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ఈ సంఘటన జరిగినట్లు భావిస్తున్నారు. బాంబు పేలుళ్లలోగాయపడ్డ సిఆర్పిఎఫ్ జవాన్ను ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా శుక్రవారం సాయంత్రం వెంకటాపురం మండల కేంద్రం వద్ద హెలికాప్టర్ ల్యాండ్ అయింది. వెంటనే గాయపడ్డ జవానును వరంగల్, హైదరాబాద్ తరలించినట్లు సమాచారం. ఈ సంఘటనపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



కేసముద్రంలో "శివాజీ మహారాజ్ జంక్షన్" గా నామకరణం చేయాలని భారీ ర్యాలీ.

కదలివచ్చిన వందలాది మంది యువకులు.

కేసముద్రం, ఫిబ్రవరి 20



స్థానిక కేసముద్రం పట్టణంలో గురువారం రాత్రి ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను స్థానిక యువకులు, దేశభక్తులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి ఉత్సవాల సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీని చేపట్టారు. ఈ ర్యాలీలో 100 మందికి పైగా యువకులు స్వచ్ఛందంగా, అత్యంత ఉత్సాహంగా పాల్గొని 'జై భవానీ.. జై శివాజీ' నినాదాలతో పట్టణాన్ని హోరెత్తించారు. స్థానికంగా ఉన్న 'పొట్టి శ్రీరాములు జంక్షన్' కు జాతి గర్వించదగిన హైందవ వీరుడు "ఛత్రపతి శివాజీ మహారాజ్ జంక్షన్" గా నామకరణం చేయాలని ఈ సందర్భంగా యువత, దేశ భక్తులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. హిందూ ధర్మ రక్షణ, దేశభక్తి, శివాజీ మహారాజ్ ఆదర్శాలను భావితరాలకు అందించాలనే దృఢ సంకల్పంతో, యువత ఎంతో క్రమశిక్షణతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ ఉత్సవ సమితి సభ్యులు, పెద్ద సంఖ్యలో కేసముద్రం యువకులు, స్థానిక పౌరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరపై పుస్తకావిష్కరణ కార్యక్రమం

-"గాడెస్ ఆఫ్ ఫోక్" పేరుతో రూపొందించిన విశిష్ట గ్రంథాన్ని కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ

ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వైభవాన్ని ప్రతిబింబించే "గాడెస్ ఆఫ్ ఫోక్" పేరుతో రూపొందించిన విశిష్ట గ్రంథాన్ని కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈరోజు విడుదల చేశారు. ఈ గ్రంథాన్ని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ ఆవిష్కరించారు. పూలే ప్రజా భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ చిత్రనిర్మాత బి నర్సింగ్ రావు పుస్తకాన్ని సంకలనం చేశారు. అరుదైన ఛాయాచిత్రాలు, చారిత్రక వివరాలు, జాతర సాంస్కృతిక వైభవం, గిరిజన సంప్రదాయాల విశిష్టతలను ఈ గ్రంథంలో సమగ్రంగా




ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు బిపి ఆచార్య, బివి పాపారావు, రిటైర్డ్ ఎన్ఐటి ప్రొఫెసర్ పాండురంగారావు, కె శ్రీధర్ మరియు రిటైర్డ్ డిజిపి ఎం రతన్ హాజరయ్యారు. మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, మేడారం జాతర గిరిజన సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ మహోత్సవాన్ని ప్రపంచ స్థాయిలో




మరింత గుర్తింపు పొందేలా చేయడానికి యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందేందుకు అవసరమైన ప్రతిపాదన సిద్ధం చేయాలని ట్రస్ట్‌కు సూచించారు. కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ చేపట్టిన ఈ ప్రచురణ మేడారం జాతర చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యతను భవిష్యత్ తరాలకు అందించే విలువైన ఆధార గ్రంథంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

# అద్దె భవనాల్లో అంగన్‌వాడీల అవస్థలు

సిడిపిఓకు కౌన్సిలర్ లలితమ్మ వినతి.

ఆదోని (పల్లె వెలుగు):

పట్టణంలోని 35వ వార్డులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల దుస్థితిపై స్థానిక కౌన్సిలర్ వెళ్లాల లలితమ్మ స్పందించారు. శుక్రవారం ఆమె ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ (జబూూ) మేడంను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రధాన సమస్యలు ప్రస్తుతం వార్డులో అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని, అవి చాలా ఇరుకుగా ఉండటం వల్ల పిల్లలు కూర్చోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని ఆమె వివరించారు. గాలి, వెలుతురు సరిగ్గా లేకపోవడం వల్ల చిన్న పిల్లలు ఉక్కపోతతో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రతా పరమైన ఇబ్బందులు: పాత భవనాల



వల్ల వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. వార్డులోని గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్యాన్ని, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే ఈ అంగన్‌వాడీ కేంద్రాలను విశాలమైన మరియు సౌకర్యవంతమైన భవనాల్లోకి మార్చాలని లలితమ్మ కోరారు. దీనిపై



సానుకూలంగా స్పందించిన సిడిపిఓ గారు, త్వరలోనే క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాను, త్వరలోనే మన వార్డు పిల్లలకు మెరుగైన వసతులు కల్పించేలా కృషి చేస్తాను.

# ఏఐ సదస్సులో నిరసనకారులపై కొరడా.. పోలీసుల గాలింపు

పల్లె వెలుగు న్యూస్)

భారత్ మండపంలోని 15 వీడియో క్లిప్‌ల ఆధారంగా నిరసనకారుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని, ఇంటరాగేషన్‌లో కొందరి పేర్లు వెలుగులోకి వచ్చాయని పోలీసులు తెలిపారు. అయితే పలువురి ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి ఉన్నట్టు గుర్తించామని చెప్పారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో వీరంగం చేసిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలపై ఢిల్లీ పోలీసులు కొరడా ఝుళిపించారు. ప్రధానమంత్రి మోదీకి, అమెకాతో వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా చొక్కాలు విప్పి నిరసనలకు దిగిన కార్యకర్తలు అక్కడి నుంచి హడావిడిగా నిష్క్రమించారు. వేదక వద్దే నలుగురిని నిర్బంధంలోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు వారిని పాటియాలా హౌస్ కోర్టు ముందు హాజరుపరచనున్నారు. తక్కిన వారి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. భారత్ మండపంలోని 15 వీడియో క్లిప్‌ల ఆధారంగా నిరసనకారుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని, ఇంటరాగేషన్‌లో కొందరి పేర్లు వెలుగులోకి వచ్చాయని పోలీసులు తెలిపారు.



అయితే పలువురి ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి ఉన్నట్టు గుర్తించామని చెప్పారు. నిరసనకారులు (యువజన కాంగ్రెస్ కార్యకర్తలు) భారత్ మండపానికి ఎలా చేరుకున్నారు? అంతకుముందు ఎక్కడున్నారు? ఎప్పుడు ఢిల్లీ వచ్చారు? వాహనాల్లో వచ్చారా? ఆ వాహనాలు ఎవరివి? సమ్మిట్‌లో గొడవకు దిగే ముందు మొబైల్ ఫోన్స్‌లో ఎవరితో మాట్లాడారు? వాళ్లు ధరించిన టీ-షర్టులు ఢిల్లీలో ప్రింటయ్యాయా? బయట ప్రింటయ్యాయా? టీ-షర్టుల ప్రింటింగ్‌కు డబ్బులు ఎవరు చెల్లించారు? నలుపు గొడుగుతో మండపంలోకి వెళ్లేందుకు ప్లాన్ చేసిందెవరు? ఈ అల్లర్లు వారి సొంత ప్లానా? దీని వెనుక ఎవరైనా ఉన్నారా? అనే కోణాల నుంచి పోలీసులు విచారణ ప్రారంభించారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్‌లో కేసు రిజిస్టర్ చేశారు. నేరపూరిత కుట్ర, పబ్లిక్ సర్వెంట్‌లను గాయపరచడం, దాడి, చట్ట ఉల్లంఘన, చట్టవిరుద్ధంగా గుమిగూడటం వంటి అభియోగాలతో వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కాగా, నిరసనకారులు తొలుత ప్రింటెడ్ సిక్టర్లున్న నలుపు గొడుగులతో మండపంలోకి అడుగుపట్టాలని ప్లాన్ చేశారని, సెక్యూరిటీ తనిఖీల్లో పట్టుబడే అవకాశాలున్నాయనే కారణంగా వ్యూహం మార్చుకుని ప్రింటెండ్ మెసేజ్‌లు ఉన్న టీ-షర్టులు ధరించాలని నిర్ణయించారని పోలీసులు చెబుతున్నారు.

# మహానందీశుని సన్నిధిలో ఆర్జేసీ పూజలు



మహానంది, పల్లె వెలుగు

మహానంది పుణ్యక్షేత్రంలోని గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లకు దేవాదాశాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర ఆజాద్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ఆయనకు ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధు స్వాగతం పలికారు. దర్శనానంతరం అలంకార మండపంలో వేదపండితులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరిగిన తీరుతెన్నులను అధికారులు, పండితులను అడిగి తెలుసుకున్నారు. ఎల్లప్పుడు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేని గౌరవ, మర్యాదపూర్వక దర్శనాలు కలిగేలా సిబ్బంది నడుచుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్‌పై జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ



కొలిమిగుండ్ల విలేఖరి (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్:-

నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ సునీల్ షేరన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులు, కేసుల పురోగతి మరియు విధుల నిర్వహణపై సమగ్రంగా పరిశీలించారు. లా అండ్ ఆర్డర్ అంశాలలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేస్తూ, ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా నేరాల నియంత్రణకు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో స్థానిక అధికారులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం

కొలిమిగుండ్ల విలేకరి( పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :-



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన సాంఘిక న్యాయం స్వేచ్ఛ సమానత్వం నేడు పాలకుల కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల ప్రమాదంలో పడ్డాయి మోడీ 12 సంవత్సరముల పాలనలో ప్రజాస్వామ్యాన్ని కాలరాశి రాజ్యాంగానికి ఏ మాత్రము గౌరవం ఇవ్వడం లేదు పైగా పూర్తి మెజారిటీ వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామంటూ గత ఎన్నికల్లో బిజెపి ప్రచారానికి ఒడిగట్టింది అధికారం వచ్చాక రాజ్యాంగ సంస్థలను పాలకులు చేతిలోకి తీసుకుని గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారు నేటికీ దేశంలో కుల మత లింగ వివక్షలు కొనసాగుతున్నాయి మోడీ పాలన సహకారంతో కార్పోరేట్లు దేశ సంపదని సొంతం చేసుకుంటున్నారు దేశవ్యాప్తంగా ఉన్నత విద్యాలయాల్లో ఐదు సంవత్సరములుగా కుల వివక్ష 118 శాతానికి పెరిగిపోయింది ఇంకా అనధికారికంగా ఎన్నో ఉన్నాయి మైనారిటీల మీద మత విద్వేషాన్ని రెచ్చగొడుతుంది అలాగే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి తూట్లు పొడిచే విధంగా మార్పు చేస్తున్నారు వీటన్నిటి పైన న్యాయపోరాటం చేయాల్సింది ఎంతో ఉన్నది వీటన్నిటిని రూపుమాపేందుకే భారత కమ్యూనిస్టు పార్టీ ఉందని వీటన్నిటికొరకే పోరాడుతామని భారత కమ్యూనిస్టు పార్టీగా ప్రతిజ్ఞ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో అవుకు మండల సిపిఐ పార్టీ నాగాంజనేయులు అందే రమేష్ పుల్లయ్య శేషాద్రి రజాక్ భాష సోను మల్లికార్జున సునీల్ కిట్టు కాసుల రమణ అలాగే రైతు సంఘం నాయకులు మద్దిలేటి రామాంజనేయులు జనార్ధన్ లక్ష్మీనారాయణ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# అగసనూరు లో ఘనంగా శ్రీ గురు రాఘవేంద్ర స్వామి రథోత్సవం




**కోసిగి, ఫిబ్రవరి -20 (పల్లెవెలుగు):**
మండల పరిధి అగసనూరు గ్రామంలో వెలిసిన శ్రీ గురు రాఘవేంద్ర స్వామి బృందావనానికి తెల్లవారుజాము నుంచి పాలభిషేకం, రుద్రభిషేకం చేసి పూజారి లతో ప్రత్యేక అభిషేకం చేశారు. అదేవిధంగా దేవాలయం ప్రధాన అర్చకులు వెంకటేష్ మాట్లాడుతూ స్వామివారి దర్శనం మహానీయమని వారన్నారు. అన్ని పార్టీ రాజకీయ శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీవారు రథోత్సవం నిర్వహించే సమయంలో కర్ణాటక, ఆంధ్ర, సాతనూరు, తుమ్మిగనూరు, మూగలదొడ్డి, కందుకూరు గ్రామాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారి రథోత్సవాన్ని దర్శించుకున్నారు. భక్తులు మొక్కులు తీర్చుకొని, కొబ్బరికాయలు కొట్టి, స్వామివారి ప్రసాదాల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారు భక్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ కు శుభాకాంక్షలు



**కేసముద్రం, ఫిబ్రవరి 20**
ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో కేసముద్రం మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన బానోత్ సునీత వెంకన్నను శుక్రవారం బేరువాడ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జూకంటి కుమార స్వామి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కేసముద్రం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాక్షించారు. కాంగ్రెస్ నాయకులు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా 'యాప్' సోపాలు




**వెల్దండ ఫిబ్రవరి 20 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**
యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫర్టిలైజర్ యాప్ తో ఆపసోపాలు పడుతున్నారు. వెల్దండ మండలానికి సింగిల్ విండో ద్వారా శుక్రవారం ఉదయం సూర్య బస్తాలు వచ్చాయని ఉదయం 10: 45 నిమిషాలకు బుకింగ్ చేసుకోవాలని వ్యవసాయ శాఖ సింగిల్ విండోస్ సిబ్బంది సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేశారు. సింగిల్ విండో కార్యాలయానికి గంట ముందే చేరుకున్న పలువురు రైతులు, వారి పిల్లల చరవాణులు పట్టుకొని సమయం వరకు వేచి ఉండి బుకింగ్కు ప్రయత్నించారు. కానీ 12 సెకండ్లు 57 మంది రైతులు బుకింగ్ చేసుకున్నారు. ఉదయం నుంచి వేచి ఉన్నప్పటికీ యూరియా బుకింగ్ అవ్వకపోవడంతో రైతులు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. యాప్ ద్వారా కాకుండా పాత పద్ధతిలోనే రైతులకు యూరియా సరఫరా చేయాలని రైతులంతా డిమాండ్ వ్యక్తం చేశారు.

# సహకార సంఘం ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**కుటుంబ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సిపిఎం నాయకులు.**

**ఆదోని (పల్లె వెలుగు):**
ఈరోజు సహకార సంఘం ఆదోని బ్యాంకు ముందు నిరవధిక సమ్మెను రెవెన్యూ డివిజన్ పరిధిలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సహకార సంఘం ఉద్యోగుల జేఏసీ నాయకులు. శశి రెడ్డి, మనోహర్ నాయుడు, వేణు గోపాల గిడ్డయ్య రహీం తుల్లా, పోతేష్ రెడ్డి, రాజేష విష్ణు రెడ్డి, సిఐటియు నాయకులు డి లక్ష్మన్న తిప్పన్న మీరు మాట్లాడుతూ సహకార సంఘంలో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. 2019 తర్వాత జాయిన్ అయిన వారిని




రెగ్యులర్ చేయాలని. సహకార ఉద్యోగులకు గ్రాచుటీ సౌకర్యాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. జీవో నెంబరు 112 రద్దుచేసి 36 జీ ఓ వెంటనే అమలు చేయాలి. మధ్యంతర భృతి అమలు చేయాలి. కావున ఇప్పటికైనా సహకార సంఘం కమిషనర్ గారు వెంటనే సహకార సంఘం ఉద్యోగులకు డిమాండ్స్ ను పరిష్కరించి న్యాయం చేయవలసిందిగా ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# మంత్రి చొరవతో కారుణ్య నియామకాలు

**పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు మంత్రి సీతక్క కి కృతజ్ఞతలు**

**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20**
ప్రజా ప్రభుత్వ ఏర్పాటు లో పంచాయతీరాజ్ లాంటి కీలక శాఖకు మంత్రి గా ఉన్న డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) పంచాయతి రాజ్ శాఖ ఉద్యోగుల తో స్నేహభావంతో ఉంటూ, దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపెడుతున్నారు.గత పది సంవత్సరముల నుండి పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాల విషయంలో చొరవ చూపి వందలాది కుటుంబాలకుపెద్ద దిక్కు గా ఉండి దాదాపు 574 నియమకాలు చేశారు, 317 జీవో విషయంలో ఉద్యోగుల సర్దుబాటు, పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కారంలో చొరవ చూపి వారికి అండగా ఉన్నారు, చాలాకాలంగా పెండింగ్ లో ఉన్న పదోన్నతులు 19/02/2026 రోజున ( 27) మంది డిప్యూటీ సీఈఓ లకు పదోన్నతి కల్పించి సీఈవోలుగా నియామకం చేశారు, (55) మంది మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు డిప్యూటీ సీఈవోలుగా పదోన్నతులు కల్పించారు, మండల పరిషత్ కార్యాలయాల్లో పనిచేస్తున్న సూపర్డెంట్ లకు దాదాపు (60) ఎంపీడీవోలుగా పదోన్నతుల కోసం కార్యాలయంలో కసరత్తు మొదలు పెట్టినారు. కార్యాలయాల్లో ఉద్యోగులు ఉత్సాహంతో పని చేయాలని ఆలోచనతో పదోన్నతులు కల్పిస్తున్నట్లు మరియు ఉద్యోగులకు న్యాయపరంగా రావలసిన ప్రతి అంశాన్ని పరిశీలిస్తున్న పంచాయతీ రాజ్ మరియు శిశు సంక్షేమ మంత్రివర్యులు . డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) కి తెలంగాణ పంచాయతీ రాజ్ ఉద్యోగుల పక్షాన ములుగు జేఏసీ కన్వీనర్ మడగురి నాగేశ్వరరావు మరియు పంచాయతీరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు బర్మావత్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వానికి ఆర్థిక భారం లేని ఎన్నో



విషయాలు పరిశీలనలో ఉన్నట్లు మరియు సూపర్డెంట్ల కు రావలసిన గెజిటెడ్ హోదాను త్వరలో పరిష్కరించాలని వారు మంత్రికోరినా రు.నాగేశ్వరరావు మడుగురి జేఏసీ కన్వీనర్ మరియ ముఖ్య సలహాదారు పంచాయతీ రాజ్ ములుగు మరియు బర్మావత్ శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు పంచాయతి రాజ్ శాఖ, తదితరులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# మేడారం సమ్మక్క సారక్క గుడి ప్రాంగణం అపరిశుభ్రత

**అధికారుల నిర్లక్ష్యంతో గుడి ప్రాంగణం దుర్వాసన**

**గుడి ప్రాంగణంలోకి గేదలు ఆవులు ప్రవేశించడం..**

**జిల్లా అధికారులు ప్లాస్టిక్ వాడకం నిషేధం... అది ప్రచారం వరకే కొనసాగింది**

**గుడి ప్రాంగణంలో ప్లాస్టిక్ వ్యర్థాలను వదిలేసిన పారిశుద్ధ్య కార్మికులు**

**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20**
ములుగు జిల్లా తాడువాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. లక్షలాది మంది భక్తులు పాల్గొని సమ్మక్కసారలమ్మలను దర్శించుకున్నారు. జాతర శాంతియుతంగా ముగిసినప్పటికీ, యాత్ర అనంతరం గుడి ప్రాంగణంలో పరిశుభ్రత సమస్యలు ఉత్పన్నమయ్యాయి. భక్తులు మొక్కులు తీర్చుకునే భాగంగా సమర్పించిన బెల్లం పెద్ద ఎత్తున గుట్టలుగా పేరుకుపోవడం గమనార్హం. వీటి వల్ల ఈగలు, దోమలు అధికంగా పెరగడంతో పాటు దుర్వాసన




వ్యాపిస్తోంది. అదనంగా, ప్లాస్టిక్ కవర్లు, చెత్తాచెదారం గుడి పరిసరాల్లో పేరుకుపోవడంతో స్థానిక ప్రజలు, అలాగే జాతర అనంతరం దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం గుడి ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య లోపం స్పష్టంగా కనిపిస్తున్నదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, దోమల వ్యాప్తితో వ్యాధులు వ్యాపించే అవకాశముందని వారు పేర్కొన్నారు.అధికారులు తక్షణమే స్పందించి: గుడి ప్రాంగణంలో పేరుకుపోయిన బెల్లం గుట్టలను తొలగించడం ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు చెత్తను పూర్తిగా శుభ్రపరచడం కీటకనాశక మందులు పిచికారీ చేయడం శాశ్వత పారిశుధ్య చర్యలు చేపట్టడం వంటి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖలు బాధ్యత వహించి మేడారం గుడి పరిసరాలను పరిశుభ్రంగా మార్చి భక్తులకు అనుకూల వాతావరణం కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బాల్క సుమన్ అరెస్టుపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం

**-ఆదిలాబాద్ జైలులో బాల్క సుమన్‌ను పరామర్శ**
**-క్యాతన్‌పల్లి ఎన్నికలపై కాంగ్రెస్‌పై ఆరోపణలు**
**-రాజ్యాంగ పరిరక్షణపై గవర్నర్ స్పందించాలని డిమాండ్**

ఆదిలాబాద్ సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, బాల్క సుమన్‌తో పాటు రాజిరెడ్డి, అనిల్ లక్ష్మీకాంత్‌లను ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిందని ఆరోపించారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోనే జైళ్లు ఉన్నప్పటికీ వారిని దూర ప్రాంతమైన ఆదిలాబాద్‌కు తరలించడం కక్షపూరిత చర్య అని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజార్టీ ఉన్నప్పటికీ, చైర్మన్ ఎన్నికను కావాలనే అడ్డుకున్నారని ఆరోపించారు. పోలీసు బందోబస్తు లేకుండా చేసి ఎన్నిక




వాయిదా పడేలా కుట్ర పన్నారని తెలిపారు. దళిత, గిరిజన, మహిళా కౌన్సిలర్లపై దౌర్జన్యాలు జరిగాయని, ఫిర్యాదు చేసేందుకు వెళ్లినా పోలీసులు కేసులు నమోదు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు మద్యం సేవించి వచ్చినప్పటికీ చర్యలు తీసుకోలేదని, కానీ బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. పోలీసుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, చట్టాన్ని అతిక్రమించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ప్రజా తీర్పును కాలరాయడం సరికాదని హరీశ్ రావు హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ప్రజల తరఫున పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని స్పష్టం చేశారు. పోలీసు అధికారులు చట్టబద్ధంగా వ్యవహరించాలని, అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని సూచించారు.

# ఎ.ఐ అవకాశాలు -ఆందోళనలు

దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా-ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' సందర్భంగా అనేక కీలకాంశాలు తెరమీదకు వచ్చాయి. భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలే ప్రశ్నార్థకంగా మారాయి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ (ఫౌండేషన్ మోడల్) కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశం చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే నిలబడిపోయాం. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, అన్ని అంశాలకు అమెరికా వైపు చూసే నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో చర్యలు తీసుకోవడం అనుమానమే! అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఇప్పటి వరకు అటువంటి ప్రకటన ఏదీ కేంద్ర ప్రభుత్వం నుండి వెలువడకపోవడమే ఈ అనుమానానికి కారణం. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జి మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పుడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం



ఆకాశానికి నిచ్చెనలు వేయడమే! ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడతాయట! ఒక వార్తా సంస్థకు ఇచ్చిన 'ప్రత్యేక' ఇంటర్వ్యూలో 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఈ మాటలు ఎలా ఉన్నప్పటికీ శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా, చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తుండగా, మన దేశంలో మోడీ సర్కారు ఈ రంగ అభివృద్ధి కోసం ఎంత ఖర్చు చేయనుందన్న విషయంలో ఇప్పటి వరకు స్పష్టత లేదు. మరోవైపు ఎఐ వద్ధి పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను అందరితో చర్చించి పారదర్శకంగా రూపొందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. అదే విధంగా దేశంలో ఉన్న యువశక్తిని సమర్ధవంతంగా వినియోగించుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్సిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి.

# ప్రజాస్వామ్యమా -రౌడీ రాజ్యమా

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడింది. పోలీస్ వ్యవస్థను వాడుకొని ప్రతిపక్ష నాయకులపై కేసుల నమోదు, అరెస్టులు చేయించింది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడింది. పోలీస్ వ్యవస్థను వాడుకొని ప్రతిపక్ష నాయకులపై కేసుల నమోదు, అరెస్టులు చేయించింది. ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను ప్రలోభాలకు గురి చేయడం ద్వారా భయానక వాతావరణాన్ని సృష్టించింది. కాంగ్రెస్ అరాచక చర్యలు చూస్తుంటే తెలంగాణలో నడుస్తున్నది ప్రజాస్వామ్యమా? రౌడీ రాజ్యమా అని సందేహం కలుగుతున్నది. ప్రజాస్వామ్యంలో అధికార పార్టీకి ఉన్న ప్రధాన బాధ్యత కేవలం పాలన చేయడం మాత్రమే కాదు. సమాన అవకాశాలు కల్పించే వాతావరణాన్ని సృష్టించాలి. ఎన్నికల సమయంలో అధికారపక్షం తటస్థత పాటించాలి. పోలీసు వ్యవస్థ పాత్ర కూడా అత్యంత కీలకం. పోలీసులు చట్టాన్ని అమలు చేసే స్వతంత్ర వ్యవస్థగా పనిచేయాలి. కానీ వారు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తే ఎన్నికల విశ్వసనీయతే ప్రశ్నార్థకమవుతుంది. మున్సిపల్ ఎన్నికల్లో ఇలాంటి ఎన్నో ఘటనలు కనిపించాయి. పాలనపై దృష్టి పెట్టకుండా అధికార దుర్వినియోగానికి రేవంత్ సర్కార్ పాల్పడు తు న్నది. తొర్రూరు మున్సిపాలిటీ ఫలితాల తర్వాత జరిగిన పరిణామాలు ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేశాయి. బీఆర్ఎస్ కార్యకర్తలపై జరిగిన దౌర్జన్యాలను తట్టుకోలేక మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కంటతడి పెట్టడం అందరినీ కలచివేసింది. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో జరిగిన పరిణామాలు రాష్ట్ర రాజకీయాలను కుదిపేశాయి. బీఆర్ఎస్‌సీపీఐ కూటమికి మెజారిటీ వచ్చినప్పటికీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను అధికార పక్షం వాయిదా వేసింది. ఈ క్రమంలో జరిగిన ఉద్రిక్తతల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమ న్‌ను పోలీసులు అరెస్ట్ చేయడం రాజకీయ ప్రేరిత చర్య. జనగామలో బీఆర్ఎస్‌కు అనుకూల ఓటు వేస్తున్న స్వతంత్ర సభ్యురాలిని కాంగ్రెస్ నేతలు అడ్డుకొనేందుకు యత్నించిన తీరు అత్యంత దుర్మార్గం. కరీంనగర్‌లో బీఆర్ఎస్ నాయకుడు తిరుపతి అరెస్టును అడ్డుకునేందుకు మాజీమంత్రి గంగుల కమలాకర్ రంగంలోకి దిగారు. పోలీసులు మాత్రం ఆ కార్యకర్తను వాహనంలో తరలించేందుకు యత్నించారు. పోలీసులపై రాజకీయ ఒత్తిడి ఎంత తీవ్రంగా ఉన్నదో ఈ ఘటనతో అర్థం చేసుకోవచ్చు. మెదక్ జిల్లాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణల తర్వాత 23 మంది బీఆర్ఎస్ కార్యకర్తలపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేశారు. రాజకీయ కక్ష సాధింపుల కోసం చట్టాలను ప్రయోగిస్తూ పోతుంటే, నిజంగా రక్షణ అవసరమైన సందర్భాల్లో ఆ చట్టాల విశ్వసనీయత



దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేసింది. హస్తం పార్టీకి అనుకూలంగా పోలీసు వ్యవస్థ వ్యవహరించింది. ఎన్నికల్లో అధికారులు, పోలీసుల బలం, బెదిరింపులతో పాలక పక్షం ముందుకు సాగితే, అది పారదర్శక పోటీ ఎలా అవుతుంది? ఇలాంటి చర్యలు తాత్కాలికంగా ఒక పార్టీకి రాజకీయ లబ్ధి చేకూర్చవచ్చు. కానీ దీర్ఘకాలంలో ప్రజాస్వామ్య వ్యవస్థపై మచ్చగా మిగిలిపోతాయి. ప్రజాస్వామ్యం రూపం మాత్రమే మిగిలి, ఆత్మ కోల్పోతుంది. ప్రజాస్వామ్య విలువలను గౌరవించడం ద్వారా మాత్రమే ఒక ప్రభుత్వం తన నైతిక బలం నిలబెట్టుకోగలదు. లేదంటే, ప్రజలే అదును చూసి ఓటుతోనే గట్టిగా సమాధానం చెప్తారు.జనగామలో బీఆర్ఎస్‌కు అనుకూల ఓటు వేస్తున్న స్వతంత్ర సభ్యురాలిని కాంగ్రెస్ నేతలు అడ్డుకొనేందుకు యత్నించిన తీరు అత్యంత దుర్మార్గం. కరీంనగర్‌లో బీఆర్ఎస్ నాయకుడు తిరుపతి అరెస్టును అడ్డుకునేందుకు మాజీమంత్రి గంగుల కమలాకర్ రంగంలోకి దిగారు. పోలీసులు మాత్రం ఆ కార్యకర్తను వాహనంలో తరలించేందుకు యత్నించారు. పోలీసులపై రాజకీయ ఒత్తిడి ఎంత తీవ్రంగా ఉన్నదో ఈ ఘటనతో అర్థం చేసుకోవచ్చు. మెదక్ జిల్లాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణల తర్వాత 23 మంది బీఆర్ఎస్ కార్యకర్తలపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేశారు. రాజకీయ కక్ష సాధింపుల కోసం చట్టాలను ప్రయోగిస్తూ పోతుంటే, నిజంగా రక్షణ అవసరమైన సందర్భాల్లో ఆ చట్టాల విశ్వసనీయత దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేసింది. హస్తం పార్టీకి అనుకూలంగా పోలీసు వ్యవస్థ వ్యవహరించింది. ఎన్నికల్లో అధికారులు, పోలీసుల బలం, బెదిరింపులతో పాలక పక్షం ముందుకు సాగితే, అది పారదర్శక పోటీ ఎలా అవుతుంది? ఇలాంటి చర్యలు తాత్కాలికంగా ఒక పార్టీకి రాజకీయ లబ్ధి చేకూర్చవచ్చు. కానీ దీర్ఘకాలంలో ప్రజాస్వామ్య వ్యవస్థపై మచ్చగా మిగిలిపోతాయి. ప్రజాస్వామ్యం రూపం మాత్రమే మిగిలి, ఆత్మ కోల్పోతుంది. ప్రజాస్వామ్య విలువలను గౌరవించడం ద్వారా మాత్రమే ఒక ప్రభుత్వం తన నైతిక బలం నిలబెట్టుకోగలదు. లేదంటే, ప్రజలే అదును చూసి ఓటుతోనే గట్టిగా సమాధానం చెప్తారు.జనగామలో బీఆర్ఎస్‌కు అనుకూల ఓటు వేస్తున్న స్వతంత్ర సభ్యురాలిని కాంగ్రెస్ నేతలు అడ్డుకొనేందుకు యత్నించిన తీరు అత్యంత దుర్మార్గం. కరీంనగర్‌లో బీఆర్ఎస్ నాయకుడు తిరుపతి అరెస్టును అడ్డుకునేందుకు మాజీమంత్రి గంగుల కమలాకర్ రంగంలోకి దిగారు. పోలీసులు మాత్రం ఆ కార్యకర్తను వాహనంలో తరలించేందుకు యత్నించారు. పోలీసులపై రాజకీయ ఒత్తిడి ఎంత తీవ్రంగా ఉన్నదో ఈ ఘటనతో అర్థం చేసుకోవచ్చు. మెదక్ జిల్లాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణల తర్వాత 23 మంది బీఆర్ఎస్ కార్యకర్తలపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేశారు. రాజకీయ కక్ష సాధింపుల కోసం చట్టాలను ప్రయోగిస్తూ పోతుంటే, నిజంగా రక్షణ అవసరమైన సందర్భాల్లో ఆ చట్టాల విశ్వసనీయత దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేసింది. హస్తం పార్టీకి అనుకూలంగా పోలీసు వ్యవస్థ వ్యవహరించింది. ఎన్నికల్లో అధికారులు, పోలీసుల బలం, బెదిరింపులతో పాలక పక్షం ముందుకు సాగితే, అది పారదర్శక పోటీ ఎలా అవుతుంది? ఇలాంటి చర్యలు తాత్కాలికంగా ఒక పార్టీకి రాజకీయ లబ్ధి చేకూర్చవచ్చు. కానీ దీర్ఘకాలంలో ప్రజాస్వామ్య వ్యవస్థపై మచ్చగా మిగిలిపోతాయి. ప్రజాస్వామ్యం రూపం మాత్రమే మిగిలి, ఆత్మ కోల్పోతుంది. ప్రజాస్వామ్య విలువలను గౌరవించడం ద్వారా మాత్రమే ఒక ప్రభుత్వం తన నైతిక బలం నిలబెట్టుకోగలదు. లేదంటే, ప్రజలే అదును చూసి ఓటుతోనే గట్టిగా సమాధానం చెప్తారు.అరెస్టులు చేయించింది. ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను ప్రలోభాలకు గురి చేయడం ద్వారా భయానక వాతావరణాన్ని సృష్టించింది. కాంగ్రెస్ అరాచక చర్యలు చూస్తుంటే తెలంగాణలో నడుస్తున్నది ప్రజాస్వామ్యమా? రౌడీ రాజ్యమా అని సందేహం కలుగుతున్నది. ప్రజాస్వామ్యంలో అధికార పార్టీకి ఉన్న ప్రధాన బాధ్యత కేవలం పాలన చేయడం మాత్రమే కాదు. సమాన అవకాశాలు కల్పించే వాతావరణాన్ని సృష్టించాలి. ఎన్నికల సమయంలో అధికారపక్షం తటస్థత పాటించాలి. పోలీసు వ్యవస్థ పాత్ర కూడా అత్యంత కీలకం. పోలీసులు చట్టాన్ని అమలు చేసే స్వతంత్ర వ్యవస్థగా పనిచేయాలి. కానీ వారు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తే ఎన్నికల విశ్వసనీయతే ప్రశ్నార్థకమవుతుంది. మున్సిపల్ ఎన్నికల్లో ఇలాంటి ఎన్నో ఘటనలు కనిపించాయి. పాలనపై దృష్టి పెట్టకుండా అధికార దుర్వినియోగానికి రేవంత్ సర్కార్ పాల్పడు తు న్నది. తొర్రూరు మున్సిపాలిటీ ఫలితాల తర్వాత జరిగిన పరిణామాలు ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేశాయి.ఎన్నికల్లో అధికారులు, పోలీసుల బలం, బెదిరింపులతో పాలక పక్షం ముందుకు సాగితే, అది పారదర్శక పోటీ ఎలా అవుతుంది? ఇలాంటి చర్యలు తాత్కాలికంగా చేకూర్చవచ్చు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కష్టాలు

**ఇసుక పేరు ఇందిరమ్మది నోరు దళారులది**



**వెల్దండ ఫిబ్రవరి 20 ప్రతినిధి రామానుజన్ పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కష్టాలు తప్పడం లేదు. 'దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని'చందంగా ఉంది ఇసుక లభ్యమవుతున్న తీరు. ఇందిరమ్మ నుంచి ఇసుక ఉచితమైన ప్రభుత్వ సంఘటన భాగానికి ట్రాక్టర్ యజమానులు లబ్ధిదారులను పిండేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ట్రిప్పు ఇసుకకు రూ. 4 వేలు ఉండగా ప్రస్తుతం రూ.6500 చిల్లర ధర పలుకుతోంది. ఇసుక ఉచితమే కదా అని ప్రశ్నిస్తే రవాణా భారం అంటూ మాటల గారడి చేస్తున్నారు వ్యాపారులు. ఇసుక ఇస్తామని ఖర్చులు తగ్గించేందుకు భరించాలని ఆర్థిక భారం తప్పడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి ఇసుకను ఉచితంగా పంపిణీ చేయాలని కోరుతున్నారు.

# ఆంక్షల కల్లోలంలో ఆర్థిక దిక్సూచి



**పల్లె వెలుగు దినపత్రిక:** ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన భారత్, ఈయూ ఒప్పందాన్ని అన్ని వాణిజ్య ఒప్పందాలకు తల్లి అని దౌత్య, వాణిజ్య నిపుణులు అభివర్ణిస్తున్నారు. రెండోసారి అధ్యక్షుడిగా గద్దెనెక్కిన తర్వాత అమెరికా ఆధిపత్యం, వివిధ దేశాలపై సుంకాల పెంపు, ఆక్షల విధింపులతో డొనాల్డ్ ట్రంప్ నియంతృత్వ ధోరణి అనుసరిస్తున్నారు. ప్రపంచంలో పెను మార్పులు సంభవిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దౌత్యపరమైన చారిత్రక ఘట్టానికి భారత్ తెరతీసింది. భావితరాలు గుర్తుంచుకునేలా భావసారూప్యత గల దేశాలతో మైత్రిని బలోపేతం చేసుకునే దిశగా కీలక ముందడుగు వేసింది. ఇందులో భాగంగా యూరోపియన్ యూనియన్ (ఈయూ)తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సన్నద్ధమైంది. ఈ మేరకు కొలిక్కి వచ్చిన చర్చలపై భారత్, ఈయూ నేడు సంయుక్త ప్రకటన చేసే అవకాశమున్నది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన భారత్, ఈయూ ఒప్పందాన్ని అన్ని వాణిజ్య ఒప్పందాలకు తల్లి అని దౌత్య, వాణిజ్య నిపుణులు అభివర్ణిస్తున్నారు. యావత్తు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్న ఈ ఒప్పందానికి దారితీసిన పరిస్థితులు ఏంటి? భవిష్యత్తులో భారత్, ఈయూ సాధించే ఫలితాలు ఎలా ఉంటాయి? అని సర్వత్రా ఆసక్తికరమైన చర్చ జరుగుతున్నది. భారత్, ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం సాధారణ పరిస్థితిలో ఏర్పడటంలేదు. ప్రపంచంలో పెరుగుతున్న అస్థిరత, దక్షిణ అమెరికాలో యూఎస్ సైనిక బలగాల కార్యకలాపాల నేపథ్యంలో పురుడు పోసుకుంటున్నది. విచ్ఛిన్నమవుతున్న ప్రపంచంలో ఈ ఒప్పందాన్ని కీలకమైన బంధంగా పేర్కొనవచ్చు. రెండు వందల కోట్ల మందికి నూతన శకం. భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం జరుగుతున్న పరిస్థితులు, సమయాన్ని పరిగణలోకి తీసుకుంటే ఇది కేవలం వాణిజ్యపరమైనదిగానే కాకుండా వ్యూహాత్మకంగా కూడా చాలా కీలకమైనది. ఢిల్లీలో జరిగిన భారతదేశ 77వ గణతంత్ర వేడుకల్లో చీఫ్ గెస్ట్‌గా ఈయూ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్‌డెర్ లేయన్ హాజరుకావడం, కర్తవ్యపథ్‌లో తొలిసారి ఈయూ సైనిక బలగాలు కవాతులో పాల్గొనడం కీలక ఘట్టం. భారత్-ఈయూ మధ్య జరుగుతున్నది కేవలం కొనుగోలు-అమ్మకం తరహా వాణిజ్య ఒప్పందం కాదు. ఇది ఒక కీలకమైన భద్రతాపరమైన భాగస్వామ్య ఒప్పందం. భారత్, ఈయూ జనాభా కలిపి చూస్తే మొత్తం 200 కోట్ల వరకు ఉంటుంది. ఈయూతో ఒప్పందం ద్వారా ఆటోమొబైల్, మద్యం తయారీ రంగాల్లో ఈయూ కంపెనీలకు సుంకాల తగ్గింపు ఉంటుంది. అలాగే సేవలు, ఔషధ రంగాల్లో భారత్‌కు మెరుగైన మార్కెట్ లభిస్తుంది. భారతీయ నిపుణులు ఈయూలోకి సులభంగా వెళ్లేందుకు వీలు కలుగుతుంది. పెట్రోడాలర్ ఒత్తిడి-ఒప్పందానికి ప్రాధాన్యత.. అంతర్జాతీయ వాణిజ్యంలో చమురు, వస్తువుల ధరను డాలర్‌లలో నిర్ణయిస్తారు. కానీ డాలర్ ఆధిపత్యంపై భిన్నవాదనలు నెలకొన్నాయి. డాలర్ వాణిజ్యం పట్ల వ్యతిరేక గళాలు వినిపిస్తున్నాయి. దీంతో డీడాలరైజేషన్ అనే విధానానికి ప్రాధాన్యత సంతరించుకున్నది. పెట్రోడాలర్ వాణిజ్య వ్యవస్థతో డాలర్ వాణిజ్యం కట్టడిలో ఉన్నది. గతంలో ఇరాక్, లిబియా దేశాధినేతలు డాలర్ వ్యవస్థను అధిగమించేందుకు ప్రయత్నించారు. దీంతో ఆయా దేశాల వ్యవహారాల్లో అమెరికా జోక్యం, ఆనాటి పరిస్థితుల చారిత్రక చేదు జ్ఞాపకాలు భౌగోళిక రాజకీయ వాతావరణంలో భూతాల మాదిరిగా వెంటాడుతున్నాయి. ఇలాంటి నేపథ్యాలతో భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కీలక మైలురాయి.ప్రపంచ ఉద్రిక్తతలు-వ్యూహాత్మక విజయం. భారత్, ఈయూ వాణిజ్య లావాదేవీలు రూపాయి, యూరోలలో జరిగితే రెండు ఆర్థిక వ్యవస్థలు డాలర్ అస్థిరత నుంచి రక్షణ పొందుతాయి. అంతేకాకుండా అమెరికా ఏకపక్ష ఆంక్షల బెడద నుంచి కూడా ఎఫ్‌టీఏ రక్షణ కవచంగా నిలుస్తుంది. నూతన భద్రత, రక్షణ భాగస్వామ్యంతో భారతీయ సంస్థలు ఈయూకు చెందిన 150 బిలియన్ యూరోల సేఫ్ (సెక్యూరిటీ యాక్షన్ ఫర్ యూరోప్) ఫ్రేమ్‌వర్క్‌ను ఉపయోగించుకోగలవు. ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ కారిడార్ సరుకు రవాణాను సులభతరం చేస్తుంది. అస్థిరతలు కలిగిన ఎర్ర సముద్రాన్ని అధిగమించడం వల్ల సరుకు రవాణా ఖర్చులను 30 శాతం తగ్గిస్తుంది. ఈయూ కార్బన్ ట్యాక్స్ సవాలే. కానీ ఈ ఒప్పందం ద్వారా ఉమ్మడి అమలు కమిటీ ఏర్పాటు చేస్తారు. భారతీయ ఉక్కు, సిమెంట్ పరిశ్రమలకు గ్రీన్‌టెక్ పరిజ్ఞానం అందిస్తారు.

## చర్చల స్ఫూర్తి.. భారత్-ఈయూ ఒప్పందం



పల్లె వెలుగు ఫిబ్రవరి 20
మొదటగా, అనిశ్చితి గురించి చూ ద్దాం. ఇది ప్రస్తుత ప్రపంచంలో నెలకొన్న ప్రమాదాలను నిర్వచించే అంశం. ప్రభుత్వాలు బహుపాక్షిక విధానాల నుంచి వైదొలుగుతున్న పరిస్థితుల్లో ప్రపంచవ్యాప్తంగా ఘర్షణల తీవ్రత పెరుగుతున్నది. చర్చల స్ఫూర్తి అనేది ఈ నెల 19-23 వరకు దావోస్‌లో జరిగిన 56వ ప్రపంచ ఆర్థిక సదస్సు ఇతివృత్తం. ఈ సదస్సులో 120 దేశాలకు చెందిన 3000 మంది ప్రతినిధులు,కంపెనీల సీఈవోలు, బోర్డు చైర్మన్లు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. వీరిలో 50 మంది ప్రభుత్వాల అధినేతలు ఉన్నారు. ప్రపంచంలోని ఐదు కీలకమైన సవాళ్లపై సదస్సులో చర్చలు జరిగాయి. అవి పోటీ ప్రపంచంలో సహకారం, వృద్ధి లక్ష్యంగా కొత్త వనరులను అన్వేషించడం, మానవ వనరులపై పెట్టుబడి, ఆవిష్కరణల బాధ్యతాయుత అమలు, భౌగోళిక సరిహద్దులను గౌరవిస్తూ శ్రేయస్సును నెలకొల్పడం లక్ష్యంగా సాగాయి. ఈ చర్చల ఫలితాలను సందర్భోచితంగా నిష్పక్షపాతంగా విశ్లేషించాల్సిన అవసరమున్నది. మొదటగా, అనిశ్చితి గురించి చూ ద్దాం. ఇది ప్రస్తుత ప్రపంచంలో నెలకొన్న ప్రమాదాలను నిర్వచించే అంశం. ప్రభుత్వాలు బహుపాక్షిక విధానాల నుంచి వైదొలుగుతున్న పరిస్థితుల్లో ప్రపంచవ్యాప్తంగా ఘర్షణల తీవ్రత పెరుగుతున్నది. సహకార వ్యవస్థ కుప్పకూలుతున్నది. స్థిరత్వం ముట్టడికి గురవుతున్నది. సహకారం స్థానంలో ఘర్షణ వచ్చి చేరే పోటీ ప్రపంచం అవతరిస్తున్నది. సహకారానికి మూలమైన నమ్మకం విలువను కోల్పోతున్నది. ఈ పరిణామాల నేపథ్యంలో అంటే చర్చల స్ఫూర్తి అనేది మునుపెన్నడూ లేనంత ఆవశ్యకమైన అంశంగా నిలుస్తున్నది. భౌగోళిక, రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితుల్లో మార్పులు నెలకొంటున్న పరిస్థితుల్లో, భాగస్వామ్య దేశాలు భావాలను పరస్పరం చెవియొగ్గి వినడం చాలా ముఖ్యం. సొంత అభిప్రాయాల గురించి ఆత్మపరిశీలన చేసుకోవడం కూడా అవసరం. దేశాలు, కూటములు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ అభిప్రాయాలను మార్చుకోవాలి. క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా సర్దుబాట్లు చేసుకోవాలి. ఈ తరహా ఆలోచనా దృక్పథం ప్రాధాన్యతను చాటేందుకు చర్చల స్ఫూర్తిని ఇతివృత్తంగా తీసుకున్నారని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో చర్చల స్ఫూర్తి దావోస్ నుంచి భారత్‌కు ప్రయాణించింది. భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవం రోజున ఢిల్లీ వేదికగా భారత్, యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం జరిగింది. రెండు దశాబ్దాల సంప్రదింపుల తర్వాత ఈ మేరకు పురోగతి సాధ్యమైంది. ఈ సందర్భంగా ఈయూ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెన్ లేయన్ దావోస్‌లో చేసిన ప్రసంగాన్ని గుర్తుచేసుకోవచ్చు. దావోస్‌లో ఆమె మాట్లాడుతూ ఈ రోజు ప్రపంచం చాలా భిన్నంగా ఉండొచ్చు. ఇందులో ఎలాంటి సందేహం లేదు. కానీ పాఠం మాత్రం అదేనని విశ్వసిస్తున్నాను. భౌగోళిక, రాజకీయపరమైన ఎదురుదెబ్బలు యూరప్‌కు ఒక అవకాశంగా మారగలవు, కచ్చితంగా మారుతాయి అని అన్నారు. ఆమె చేసిన ఈ వ్యాఖ్యల నేపథ్యం గమనిస్తే చాలా కీలకమైన ప్రకటనగా గుర్తించవచ్చు. గ్రీన్‌ల్యాండ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దురాక్రమణ ధోరణి కనబరుస్తున్నారు. ఈ వైఖరిని యూరోపియన్ యూనియన్ వ్యతిరేకించింది. దీంతో ఈయూపై వాణిజ్య యుద్ధాన్ని తీవ్రం చేస్తామని ట్రంప్ హెచ్చరించి, ఆ తర్వాత వెనక్కి తగ్గారు. ఇలాంటి పరిణామాల కొనసాగింపుగా దావోస్ వేదికగా ఉర్సులా చేసిన ప్రకటనను చూడాలి. ఇదే పరిస్థితుల్లో భారత్‌పై అమెరికా విధించిన 50 శాతం సుంకాలపై ప్రతిష్టంభన కొనసాగుతున్నది. భారత్ వ్యూహాత్మక, వాణిజ్య సంబంధాలను వేగవంతం చేసింది. చారిత్రకమైన భారత్, ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం 200 కోట్ల మంది జనాభా కలిగిన మార్కెట్‌ను సృష్టిస్తుంది. ఈ మార్కెట్ విలువ ప్రపంచ జీడీపీలో 25 శాతం ఉంటుంది. ఇటీవల వాన్‌డెర్ లేయన్, భారత వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి పీయూష్ గోయల్.. ఈ ఒప్పందాన్ని అన్ని వాణిజ్య ఒప్పందాలకు తల్లి వంటిది అని పేర్కొన్నారు. భారతదేశం ఇటీవల వివిధ దేశాలతో పలు ఒప్పందాలను కుదుర్చుకుంది. ఈ పరిణామాల నేపథ్యంలో అంటే చర్చల స్ఫూర్తి అనేది మునుపెన్నడూ లేనంత ఆవశ్యకమైన అంశంగా నిలుస్తున్నది. భౌగోళిక, రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితుల్లో మార్పులు నెలకొంటున్న పరిస్థితుల్లో, భాగస్వామ్య దేశాలు భావాలను పరస్పరం చెవియొగ్గి వినడం చాలా ముఖ్యం. సొంత అభిప్రాయాల గురించి ఆత్మపరిశీలన చేసుకోవడం కూడా అవసరం. దేశాలు, కూటములు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ అభిప్రాయాలను మార్చుకోవాలి. క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా సర్దుబాట్లు చేసుకోవాలి. ఈ తరహా ఆలోచనా దృక్పథం ప్రాధాన్యతను చాటేందుకు చర్చల స్ఫూర్తిని ఇతివృత్తంగా తీసుకున్నారని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో చర్చల స్ఫూర్తి దావోస్ నుంచి భారత్‌కు ప్రయాణించింది. భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవం రోజున ఢిల్లీ వేదికగా భారత్, యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం జరిగింది. రెండు దశాబ్దాల సంప్రదింపుల తర్వాత ఈ మేరకు పురోగతి సాధ్యమైంది. ఈ సందర్భంగా ఈయూ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెన్ లేయన్ దావోస్‌లో చేసిన ప్రసంగాన్ని గుర్తుచేసుకోవచ్చు. దావోస్‌లో ఆమె మాట్లాడుతూ ఈ రోజు ప్రపంచం చాలా భిన్నంగా ఉండొచ్చు. ఇందులో ఎలాంటి సందేహం లేదు. కానీ పాఠం మాత్రం అదేనని విశ్వసిస్తున్నాను. భౌగోళిక, రాజకీయపరమైన ఎదురుదెబ్బలు యూరప్‌కు ఒక అవకాశంగా మారగలవు, కచ్చితంగా మారుతాయి అని అన్నారు. ఆమె చేసిన ఈ వ్యాఖ్యల నేపథ్యం గమనిస్తే చాలా కీలకమైన ప్రకటనగా గుర్తించవచ్చు. గ్రీన్‌ల్యాండ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దురాక్రమణ ధోరణి కనబరుస్తున్నారు. ఈ వైఖరిని యూరోపియన్ యూనియన్ వ్యతిరేకించింది. దీంతో ఈయూపై వాణిజ్య యుద్ధాన్ని తీవ్రం చేస్తామని ట్రంప్ హెచ్చరించి, ఆ తర్వాత వెనక్కి తగ్గారు. ఇలాంటి పరిణామాల కొనసాగింపుగా దావోస్ వేదికగా ఉర్సులా చేసిన ప్రకటనను చూడాలి. ఇదే పరిస్థితుల్లో భారత్‌పై అమెరికా విధించిన 50 శాతం సుంకాలపై ప్రతిష్టంభన కొనసాగుతున్నది. భారత్ వ్యూహాత్మక, వాణిజ్య సంబంధాలను వేగవంతం చేసింది. చారిత్రకమైన భారత్, ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం 200 కోట్ల మంది జనాభా కలిగిన మార్కెట్‌ను సృష్టిస్తుంది. ఈ మార్కెట్ విలువ ప్రపంచ జీడీపీలో 25 శాతం ఉంటుంది. ఇటీవల వాన్‌డెర్ లేయన్, భారత వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి పీయూష్ గోయల్.. ఈ ఒప్పందాన్ని అన్ని వాణిజ్య ఒప్పందాలకు తల్లి వంటిది అని పేర్కొన్నారు. ఉదాహరణకు యూరోపియన్ స్వేచ్ఛా వాణిజ్య సంఘం (ఈఎఫ్‌టీఏ)తో జరిగిన అగ్రిమెంట్. ఈ రోజు ప్రపంచం చాలా భిన్నంగా ఉండొచ్చు. ఇందులో ఎలాంటి సందేహం లేదు. కానీ పాఠం మాత్రం అదేనని విశ్వసిస్తున్నాను.

## వివాహ వేడుకలలో రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బూట్ట ప్రతుల్







నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 20
నందవరం మండలం పరిధిలోని కనకవీడు గ్రామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కనగ్గారీ రామలింగడు, కనగ్గారీ హనుమంతమ్మ జేష్ఠ పుత్రుడు మల్లికార్జున వివాహ వేడుక అంగరంగ వైభవంగా సంప్రదాయబద్ధంగా ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు, మాజీ ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త బుట్టా రేణుక తనయుడు,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ నూతన వధూవరులను ఆశీర్వాదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకలలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల కన్వీనర్ జె. శివారెడ్డి గౌడ్ ,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ముగతి వీరుపాక్షి రెడ్డి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి ,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ ,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బనవాసి బసిరెడ్డి , రామలింగడు , కాజన్న ,శివయ్య , నడిపి పెద్దయ్య , శివ , కనగ్గారి వేమన్న , కనగ్గారి మల్లయ్య , కనగ్గారి రమేష్ చంద్ర , గోవిందు , గోపాల్ , రాము , తదితర ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆశీస్సులు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## నిధులివ్వకపోతే నిలదీస్తం-సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ బహిరంగలేఖ

పల్లె వెలుగు ఫిబ్రవరి 20
రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఈ తరుణంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మీరిచ్చిన హామీల గురించి తెలంగాణ ప్రజల పక్షాన గుర్తుచేసేందుకే ఈ లేఖ రాస్తున్నాను. తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరిట మభ్యపెట్టి రెండేండ్లు గడిచినా ఇప్పటికీ అమలుకు నోచుకోని నేపథ్యంలో, కనీసం ఈ సారి బడ్జెట్‌లోనైనా అవసరమైన నిధులు కేటాయించాలని నాలుగు కోట్ల ప్రజల పక్షాన మిమ్మల్ని కోరుతున్నాను. నిధులివ్వకపోతే నిలదీస్తం.. సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ బహిరంగలేఖ గౌరవనీయులు ముఖ్యమంత్రి. శ్రీ ఏ రేవంత్‌రెడ్డి గారికి నమస్కారం, రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఈ తరుణంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మీరిచ్చిన హామీల గురించి తెలంగాణ ప్రజల పక్షాన గుర్తుచేసేందుకే ఈ లేఖ రాస్తున్నాను. తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరిట మభ్యపెట్టి రెండేండ్లు గడిచినా ఇప్పటికీ అమలుకు నోచుకోని నేపథ్యంలో, కనీసం ఈ సారి బడ్జెట్‌లోనైనా అవసరమైన నిధులు కేటాయించాలని నాలుగు కోట్ల ప్రజల పక్షాన మిమ్మల్ని కోరుతున్నాను. వృద్ధులు, వితంతువులకు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచడానికి ఎన్ని నిధులు కావాలో లెక్కగట్టి ప్రతి పైసాను ఈ సారి బడ్జెట్‌లో కేటాయించాల్సిన బాధ్యత మీపై ఉన్నది. అలాగే రాష్ట్ర జనాభాలో సగభాగంగా ఉన్న ప్రతీ ఒక్క మహిళకు మహాలక్ష్మి కింద నెలకు రూ.2500లు అందజేస్తామని హామీ ఇచ్చారు. 25 నాలుగు గడిచిపోయినా ఇప్పటికీ ఒక్క లబ్ధిదారుకు ఒక్క పైసా దక్కలేదు. అందుకే ఈ సారి బడ్జెట్ కేటాయింపుల్లో ఈ గ్యారెంటీ అమలుకు అడుగులు పడకపోతే ఆడబిడ్డలు ఊరుకునే ప్రసక్తే లేదనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. అలాగే పంజాబ్‌ను తలదన్నేలా, దేశానికే ధాన్యాగారంగా కేసీఆర్ గారి హయాంలో తెలంగాణను తీర్చిదిద్దిన రైతులకు రైతుబంధును రూ.15 వేలకు పెంచుతామని మాటిచ్చి మోసం చేసినందుకు ముందుగా క్షమాపణలు చెప్పి, ఆ మొత్తాన్ని బడ్జెట్‌లో కేటాయించాలని అన్నదాతల పక్షాన కోరుతున్నాను. ఇప్పటికే మూడుసార్లు పెండింగ్‌లో పెట్టిన రైతుబంధు బకాయిలను కూడా చెల్లించాలన్న రైతుల డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నాను. అలాగే కౌలు రైతులకు, రైతు కూలీలకు కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వారి ఖాతాల్లో నిధులు జమ చేయాలని కోరుతున్నాను. రైతులు, మహిళలకే కాదు, నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీ కూడా రెండేండ్ల నుంచి పెండింగ్‌లోనే ఉన్నది. తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాల భర్తీతోపాటు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి వంటి హామీల అమలుకు కూడా కేటాయింపులు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న ఆర్థిక సాయం అందజేయడానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని బీఆర్‌ఎస్ పక్షాన కోరుతున్నాను. ఈ బహిరంగ లేఖను రాయడానికి ప్రధాన కారణం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతున్నా, ఇప్పటికీ మీరిచ్చిన హామీల్లో 95 శాతం పెండింగ్‌లోనే ఉన్న




నేపథ్యంలో.. ఈ సారైనా బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని, లేకపోతే తెలంగాణ సమాజం ఇంకా ఓపికపట్టే ప్రసక్తే లేదని గుర్తుచేస్తున్నాను. ప్రస్తుతం మీడియాలో, ఇతర మాధ్యమాల ద్వారా వస్తున్న వార్తలు, సమాచారం ప్రకారం రానున్న బడ్జెట్‌లో కూడా అభయహస్తంలో హామీ ఇచ్చిన గ్యారెంటీలు, హామీలకు నిధుల కేటాయింపు చేస్తున్నట్టు కనబడటంలేదు. ప్రజాపాలన పేరిట మరొక్కసారి ప్రజలను మభ్యపెట్టడానికి, నిట్టనిలువునా మోసగించడానికే సన్నాహాలు చేస్తున్నట్టు కనబడుతున్నది. అలాగే పనికిరాని అంశాలను తెరపైకి తెచ్చి ప్రతిసారీ అటెన్షన్ డైవర్ట్ చేయాలని మీరు చేస్తున్న కుట్రలు తెలంగాణ సమాజానికి అర్థమైపోయాయి. 2023 ఎన్నికల సందర్భంగా ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, ప్రస్తుత లోక్‌సభలో ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్‌గాంధీ, శ్రీమతి సోనియాగాంధీ సమక్షంలో కాంగ్రెస్ అభయహస్తం పేరిట దాదాపు 420 హామీలు ఇచ్చిన విషయాన్ని గాలికొదిలేయడం అత్యంత దుర్మార్గం. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 6 గ్యారంటీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని, మొదటి క్యాబినెట్‌లోనే 6 గ్యారెంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని నాడు పీసీసీ అధ్యక్షుడిగా మీరు హామీ ఇచ్చిన విషయాన్ని మీరు మరిచిపోయినట్టు నటించినా, ప్రజలకు మాత్రం అన్నీ గుర్తున్నాయనే విషయాన్ని స్పష్టంచేస్తున్నాను. ఇంటింటికీ గ్యారెంటీ కార్డులను కూడా పంపిణీ చేసి, ఇన్నేండ్లపాటు దగా చేయడాన్ని తెలంగాణ సమాజం సహించదు. అప్పటి సీఎల్పీ నాయకుడు, ప్రస్తుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టివిక్రమార్క ఈ గ్యారెంటీ కార్డులను భద్రం గా దాచిపెట్టుకోవాలని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ గ్యారెంటీ కార్డులోనిప్రతి ఒక్క గ్యారంటీనీ అమలు చేస్తామన్న వాగ్దానానికి ఇన్నాండ్లు పాతరేయడం ప్రజలకు వెన్నుపోటు పొడవడమే. నాటి గ్యారెంటీ కార్డులే ఇవాళ బాకీ కార్డులై మీ పాపాలను ప్రజాక్షేత్రంలో ప్రశ్నిస్తున్నాయి. ప్రజల నోట్లో మట్టి కొట్టిన మీ పాపాల ప్రక్షాళన జరగాలంటే ఈ సారి బడ్జెట్‌లోనైనా హామీల ఆధారంగా కేటాయింపులు చేయాల్సిన బాధ్యత మీపై ఉన్నది. ఒక్కో అక్క చెల్లెమ్మకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా రూ.62,500 బాకీ పడింది. అవ్వాతాతలకు, బీడీ కార్మికులకు నెలకు పెన్షన్ రూ.4 వేలు చేస్తామన్నారు. కానీ, ఈ 25 నెలల్లో ఒక్కొక్కరికి రూ. లక్ష రూపాయల వరకూ బాకీ పడ్డారు. దివ్యాంగులను దారుణంగా దగాచేశారు. కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ కింద ఈ రెండేండ్లలో పెండ్లి చేసుకున్న ఆడబిడ్డల తల్లులందరికీ తులం చొప్పున బంగారం బాకీ పడ్డారు. యువ వికాసం కింద రూ.5 లక్షల విద్యాభరోసా కార్డు, విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వనేలేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా వేల కోట్లు బాకీ పేరుకుపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడే ప్రమాదం పొంచి ఉన్నది. ఇలా 42 పేజీల మ్యానిఫెస్టోలోని 420 హామీల్లో 5 శాతం కూడా అమలు చేయకుండా ప్రజలను దగా చేసిన ఘనచరిత్ర కాంగ్రెస్‌కే దక్కుతుంది. కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతుల కోసం ప్రతిష్ఠాత్మక పథకాలు అమలు చేసిన విషయం గుర్తుచేస్తున్నాను. ఖరీఫ్, రబీ సీజన్ల ప్రారంభానికి ముందే క్రమం తప్పకుండా రైతుబంధును వారి ఖాతాల్లో జమ చేసిన విషయం మీకు గుర్తులేనట్టు నటించినా, ప్రతి రైతుకూ గుర్తున్నది. ఇటీవల మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతుబంధు నిధులు జమ చేస్తామని వాగ్దానం చేశారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసి 10 రోజులు కావొస్తున్నా ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో రైతుబంధు నిధులు జమ కాలేదు. మీ ప్రకటనలన్నీ గాలి మాటలేనని, ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ సర్కార్ నైజమని మరొకసారి రుజువైంది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌లో మీరు ఇచ్చిన హామీపై మాటమార్చి, ఐదేండ్లలో భర్తీ చేస్తామని టీపీసీసీ అధ్యక్షుడు శ్రీ మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొనడం నిరుద్యోగ యువత గొంతుకోయడమే. అంతేకాదు నిరుద్యోగులకు ప్రతినెలా రూ. 4 వేల నిరుద్యోగ భృతి చెల్లిస్తామన్న వాగ్దానాన్ని పూర్తిగా గంగలో కలిపి, ఇప్పటివరకు నయాపైసా కూడా చెల్లించకుండా యువతను మోసగించారు. కేసీఆర్ గారి హయాంలో నియామక ప్రక్రియ పూర్తిచేసిన వాటికి కాగితాలిచ్చి ఫొటోలకు పోజులివ్వడం తప్ప పట్టుమని పదివేల కొత్త ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వకపోవడం అత్యంత దారుణం. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రతి ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సాయం అందజేస్తామని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సామాజిక భద్రత కల్పిస్తామన్నారు. ఈ రెండేండ్లలో హామీల అమలుకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఉపాధి లేక రోడ్డునపడ్డ ఒక్కో ఆటోడ్రైవర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.24 వేలు బాకీ పడిన నేపథ్యంలో ఆ బకాయిలను కూడా ఈ బడ్జెట్‌లో కేటాయించాలని కోరుతున్నాను. వచ్చిన తర్వాత ఈ గ్యారెంటీ కార్డులోనిప్రతి ఒక్క గ్యారంటీనీ అమలు చేస్తామన్న వాగ్దానానికి ఇన్నాండ్లు పాతరేయడం ప్రజలకు వెన్నుపోటు పొడవడమే అభయహస్తంలో పొందుపరిచిన గ్యారెంటీలు, 420 హామీల అమలుకు ఎన్ని నిధులు అవసరమో బాధ్యత మీపై ఉన్నది. ఒక్కో అక్క చెల్లెమ్మకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా రూ.62,500 బాకీ పడింది.ప్రకటించి బడ్జెట్‌లో ప్రతిపైసాకూ లెక్క కట్టాలని తెలంగాణలోని సకల జనుల తరపున డిమాండ్ చేస్తున్నాను. 2026-2027 బడ్జెట్‌లో మరోసారి 6 గ్యారెంటీలు, 420 హామీలు, డిక్లరేషన్ల కింద ఇచ్చిన వాగ్దానాల అమలుకు తగిన నిధులు కేటాయించకపోతే, మోసకారి కాంగ్రెస్‌ను ప్రజలపక్షాన ఎక్కడికక్కడ నిలదీస్తామని గుర్తుచేస్తున్నాను. తెలంగాణ ప్రజాగ్రహానికి ముఖ్యమంత్రితోపాటు, మంత్రులు ప్రజాక్షేత్రంలో తిరగలేరనే విషయాన్ని కూడా స్పష్టంచేస్తున్నాను.

# వలస పాలకుల వంచనల పరంపర

పల్లె వెలుగు ఫిబ్రవరి 20

ఆంధ్రా ముఠా ద్వారా తెలంగాణకు నష్టం చేయించడమే కాకుండా, తన వ్యక్తిగత చర్యల వల్ల కూడా తీర్చలేని కష్టాలు, నష్టాలు కలిగించారు సమైక్య పాలకులు. ఆంధ్ర పాలకుల కథ, తెలంగాణ వ్యథ–30 ఆంధ్రా ముఠా ద్వారా తెలంగాణకు నష్టం చేయించడమే కాకుండా, తన వ్యక్తిగత చర్యల వల్ల కూడా తీర్చలేని కష్టాలు, నష్టాలు కలిగించారు సమైక్య పాలకులు. ఉమ్మడి రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి నుంచి ఆఖరి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి వరకు తెలంగాణకు నష్టం చెయ్యని ఆంధ్రా పాలకుడు ఒక్కరూ లేరు ఆ గుంపులో. వలస పాలకుల వివక్ష తెలంగాణ జిల్లాలను సంక్షోభంలో పడేసింది. అప్పర్ కృష్ణా, భీమా ప్రాజెక్టులను ఆపేయడంతో పాలమూరు జిల్లా ఎండిపోయింది. రైతుల్లో ఎక్కువ శాతం ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు కూలీ పనుల కోసం వలసపోయారు. కృష్ణా నదీ జలాలు రాయలసీమకు ఎక్కువగా తరలించాలని వలస వంచకులు ఈ ప్రాజెక్టులను నిలిపివేశారు. దాంతో 2014 వరకు రోజూ రాత్రి పూటకు 3 బస్సుల నిండా ఆ జిల్లా వాసులు ఇతర రాష్ట్రాలకు వలసపోయారు. ఇది మూడు తరాల వారిని హింసపెట్టిన వలస పాలకుల 27వ తప్పు. 2014 తర్వాత తెలంగాణ పాలనలో మార్పు వచ్చింది. ఇప్పుడు వలస బస్సులు ఆగిపోయాయి.గతవారం ప్రచురించిన 'కాంగ్రెస్ పాపాలు.. చిత్రగుప్తుడి చిట్టాలోంచి'కి కొనసాగింపుగా 17. తెలంగాణలో నీటిపారుదల సౌలభ్యం కోసం 1944 నాటికే నిజాం ప్రభుత్వం చాలా ప్రాజెక్టులను సిద్ధం చేసింది. అప్పటి పరిస్థితుల్లో వెంటనే వాటిని ప్రారంభించడానికి వీలుపడలేదు. వెల్లోడి ప్రభుత్వం 1951 జూలైలో ఢిల్లీలో జరిగిన సమావేశంలో ఆ ప్రాజెక్టులన్నింటికీ అనుమతి పొందింది. కానీ, ఫజల్ అలీ తన నివేదికలో పేర్కొన్నట్టు ఆంధ్రాతో విలీనమయ్యాక ఈ ప్రాజెక్టులన్నీ మూతపడ్డాయి. ఆయన ఊహించిందే నిజమై తెలంగాణ మిగులు నిధులు రూ.67 కోట్లు ఆంధ్రాలోని ప్రకాశం బరాజ్, ధవళేశ్వరం ఆనకట్టలు మళ్లీ కట్టడానికి ఆంధ్రా పాలకుల బ్యాంకు ఖాతాల్లోకి వెళ్లాయి. డబ్బు ముఖం చూడక ఆంధ్ర రాష్ట్రంలో అల్లాడినవారు కుబేరులయ్యారు. తెలంగాణ తలపెట్టి, అనుమతులు పొందిన ప్రాజెక్టులు మూలనపడ్డాయి, పురుడు పోసుకోకుండానే మరణించాయి. ఇది కాంగ్రెస్ పార్టీ, నెహ్రూ చేసిన 17వ పాపం! దీనివల్ల ఐదు దశాబ్దాలు నరకం అనుభవించిన తెలంగాణ.. ఆ పార్టీని ఆదరించకూడదు. 18. 1923–31లో నిర్మించిన నిజాంసాగర్, అప్పర్ మానేరు (1950), ఘనపూర్ ఆయకట్టు (1905), డిండి, మూసీ (1954) అన్నీ నిజాం కాలంలో మొదలుపెట్టిన ప్రాజెక్టులే. రామప్ప, పాకాల, ఘనపురం, శనిగరం, శాలిగౌరారం, పెండ్లిపాకల, భీమునిపల్లి, ఆసిఫ్‌నగర్‌ను కూడా నిజాం పునరుద్ధరించారు. నిజాం రాజులు ప్రజలకు అత్యవసరమైన వ్యవసాయం పట్ల ఎంత శ్రద్ధ తీసుకున్నారంటే 1867 నాటికే ఏటా బడ్జెట్‌లో రూ.2 లక్షలు నీటిపారుదల రంగానికి కేటాయించేవారు. రోస్ అలెన్ అనే బ్రిటిష్ ఇంజినీర్, నీటిపారుదలరంగ నిపుణుడిని చీఫ్ ఇంజినీర్‌గా నియమించారు 1897లో. ఈ రంగం గురించి ఇంత శ్రద్ధ తీసుకున్న నిజాంకు వ్యతిరేకంగా పోట్లాడిన కమ్యూనిస్టులకు ఆంధ్రా కుటిలత్వాలు కండ్లబడలేదు. ఏ ఒక్కరోజూ, ఏ ఒక్క అన్యాయాన్నీ ఎదుర్కోవటానికి పోరాటం చేయలేదు.. అప్పుడప్పుడు మాటలు తప్ప. ఆ పార్టీకి కూడా, కాంగ్రెస్‌తోపాటు మంగళం పాడాలి తెలంగాణ ప్రజలు. ఇది ఈ పార్టీలు చేసిన 18వ పాపం! 19. నెహ్రూ మంత్రివర్గంలో ఆంధ్రా మనిషే అయిన కేఎల్ రావు అనే ఇంజినీర్ నీటిపారుదలశాఖ మంత్రిగా ఉండేవాడు. ఆయన స్పష్టంగా పోచంపాడు ప్రాజెక్టు తెలంగాణకు ఎంత ముఖ్యమో చెప్పాడు. అయినా 1958లో ఆ ప్రాజెక్టు సామర్థ్యాన్ని పావు వంతుకు తగ్గించాడు సంజీవరెడ్డి. 257 టీఎంసీలతో ఆరు జిల్లాలకు నీరు అందించాల్సిన ఆ ప్రాజెక్టును 60 టీఎంసీలతో 2 జిల్లాలకు మాత్రమే పరిమితం చేసి, పాపం మూటగట్టుకున్నాడు సంజీవరెడ్డి. దానితో ప్రతిపాదించిన ఉత్తర కాల్వ విద్యుత్తు ఉత్పాదన, దక్షిణ కాల్వ, మానేరు డ్యామ్ అన్నీ రద్దయిపోయాయి ఆయన మూలంగా. 20. ఇంకొక పని ఏమిటంటే.. లక్ష ఎకరాలకు సాగునీరు, హైదరాబాద్‌కు తాగునీరు అందించే దేవునూరు ప్రాజెక్టును నీలం సంజీవరెడ్డి నిష్కారణంగా రద్దు చేశాడు. అది గొప్ప బహుళార్థ సాధక ప్రాజెక్టు. తాగునీరు, సాగునీరు, విద్యుత్తు ఉత్పాదన చేసే బంగారు ప్రాజెక్టు ఆ నిరంకుశుడి వల్ల రద్దయిపోయింది. 21. ఈ ప్రాజెక్టును విరమించుకున్నందుకు పోచంపాడు సామర్థ్యాన్ని కుదించవద్దని ముఖ్యమంత్రిని రీజినల్ కమిటీ కోరింది. కానీ, తెలంగాణకు నష్టం చేకూర్చే పనికి పాల్పడ్డాడు.. సంజీవరెడ్డి. తెలంగాణ ప్రాంత



శాసనసభ్యుల మాటలను కూడా పట్టించుకోలేదు. ఇది కాంగ్రెస్ పార్టీ 21వ తప్పు. ఆ కుదించిన ప్రాజెక్టుకే ఏమీ పట్టనట్టు 1963 జూలైలో నెహ్రూ శంకుస్థాపన చేశాడు. రాష్ట్రానికి జరిగిన అన్ని అన్యాయాల్లో కేంద్రానికి కూడా పాత్ర ఉన్నది. 22. ఈ ప్రాజెక్టును ఇంకో రకంగా కూడా నిర్వీ ర్యం చేశాడు నీలం సంజీవరెడ్డి. 234 టీఎంసీల నీళ్లు లభిస్తున్నా మొదట 66 టీఎంసీలు చాలనీ, చివరిగా 41 టీఎంసీల నీళ్లు తెలంగాణ ప్రాజెక్టుకు ఖరారు చేశాడు ఆయనే. మిగతా నీరంతా ఆంధ్రాకే పారుతుంది కదా! ఇది 22వ తప్పు. 23. మొదట కడెం ప్రాజెక్టుకు 53 టీఎంసీల నీరు కేటాయించారు. దాన్ని వలస ప్రభుత్వం 12 టీఎంసీలకు కుదించింది. ఇది 23వ తప్పు. 24. వలస పాలకులు చేసిన ఇంకొక ద్రోహం ఏమిటంటే.. 1963లో ప్రారంభించిన పోచంపాడు ప్రాజెక్టు కోసం కొనుగోలు చేసిన సామానంతా శ్రీశైలానికి తరలించి, ఆ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేశారు. ఇది 24వ తప్పు, తీవ్ర అన్యాయం. 25. ఆ కాలమంతా తెలంగాణకు చెందాల్సిన నీళ్లను చాలా సమైక్య ప్రభుత్వం తక్కువగా తీసుకునేటప్పటికీ, ఆ నీటిని మహారాష్ట్రకు, కర్నాటకకు కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. అయినా కూడా ఈ వలస ముఖ్యమంత్రులు నోరు విప్పలేదు. వేరేవాళ్లు బాగుపడవచ్చు, కానీ తెలంగాణ మాత్రం కూలిపోవాలి, ఎడారిగా మారాలి అనీ అలాగే మార్చారు కూడా! ఇది 25వ తప్పు. 26. ఉభయ ప్రాంతాలకు అవసరమున్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయంలో కూడా తెలంగాణకు చాలా అన్యాయం జరిగింది. మొదట అనుకున్న ప్రాజెక్టు ఏలేశ్వరం దగ్గరైతే, తన ప్రాంతానికి ఎక్కువ లాభం చేకూరాలని ఇంకో ఆంధ్రుడు కేఎల్ రావు ఆ ప్రాజెక్టును బాగా కిందికి నందికొండ వద్దకు జరిపారు. నందికొండ వద్ద నిర్మిస్తే నష్టం జరుగుతుందని తెలంగాణ వారికి తెలిసినా నిస్సహాయులైపోయారు. నెహ్రూ ఒప్పుకోవడంతో ఆయనే శంకుస్థాపన కూడా చేశారు. దాని వల్ల కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యే వరకు అంటే, 1954 నుంచి 2014 వరకు దాదాపు ఆరు దశాబ్దాలు ఫ్లోరైడ్ భూతం నల్లగొండ వాసుల ఆరోగ్యాన్ని తినేసింది. ఇది వలస నాయకులు చేసిన క్షమించరాని నేరం. ఇది 26వ తప్పు. అంతేకాక ఈ ప్రాజెక్టులో నిపుణులు నిర్దేశించినట్టు కాకుండా తెలంగాణ ప్రాంత ఆయకట్టును తగ్గించి ఆంధ్రా ఆయకట్టు పెంచారు. దీనికి కాల్వను కేఎల్ రావు మళ్లించాడు. కానీ, ఖర్చు మాత్రం రెండు ప్రాంతాలకు సమంగా పంచారు. ఈ పాపంలో మోసం, నైతిక విలువల హననం కూడా కలిశాయి. 27. వలస పాలకుల వివక్ష తెలంగాణ జిల్లాలను సంక్షోభంలో పడేసింది. అప్పర్ కృష్ణా, భీమా ప్రాజెక్టులను ఆపేయడంతో పాలమూరు జిల్లా ఎండిపోయింది. రైతుల్లో ఎక్కువ శాతం ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు కూలీ పనుల కోసం వలసపోయారు. కృష్ణా నదీ జలాలు రాయలసీమకు ఎక్కువగా తరలించాలని వలస వంచకులు ఈ ప్రాజెక్టులను నిలిపివేశారు. దాంతో 2014 వరకు రోజూ రాత్రి పూటకు 3 బస్సుల నిండా ఆ జిల్లా వాసులు ఇతర రాష్ట్రాలకు వలసపోయారు. ఇది మూడు తరాల వారిని హింసపెట్టిన వలస పాలకుల 27వ తప్పు. 2014 తర్వాత తెలంగాణ పాలనలో మార్పు వచ్చింది. ఇప్పుడు వలస బస్సులు ఆగిపోయాయి. 28. తెలంగాణ నిధులతో నిర్మించిన కిన్నెరసాని ప్రాజెక్టు ఖమ్మం జిల్లాలోని నిరుపేద ఆదివాసీలకు ఎప్పుడూ ఉపయోగపడలేదు. అక్కడి నుంచి ధవళేశ్వరం ఆయకట్టు కింది ఆంధ్రా ప్రాంత భూముల్లో రెండో పంట కోసం 60 ఏండ్లు ఉపయోగపడింది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ప్రజలు వారి ప్రాంత నాయకుల ద్వారా బాగా లాభపడ్డారు. ఇది కాంగ్రెస్ 28వ తప్పు. ప్రాజెక్టులు, ఉద్యోగాలలో వలస పాలకులు చేసిన లెక్కలేనన్ని మోసాల్లో కొన్నింటిని మాత్రమే చూశాం‍డ ఇది వరకు వ్యాసాల్లో. మసిపూసి మా రేడు కాయ చేసి, నీళ్లు, నియామకాల విషయంలోనే అంత మోసం చేసిన వారికి మిగులు నిధు లు తరలించటం కష్టమా? ఆదాయం వారి చేతి లో, లెక్కలు వారి చేతిలో! ఫజల్ అలీ కమిషన్ నివేదికలో ముఖ్యంగా పేర్కొన్న విషయం మిగు లు నిధులు. ఎందుకంటే, విలీన ఆలోచనే మసిపూయడంగా కనిపించింది న్యాయమూర్తి ఫజల్ అలీకి. డబ్బు చాలక వాపిరిగొట్టు ముఖంవాడు అలమటిస్తుంటే, ఆ డబ్బు వాడి ముందు పెడితే అప్పనంగా కొట్టేయకుండా

ఉంటాడా? అలా దొంగలకు తాళాలిచ్చినట్టయింది తెలంగాణలో.తెలంగాణకు చెందాల్సిన నీళ్లను చాలా సమైక్య ప్రభుత్వం తక్కువగా తీసుకునేటప్పటికీ, ఆ నీటిని మహారాష్ట్రకు, కర్నాటకకు కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. అయినా కూడా ఈ వలస ముఖ్యమంత్రులు నోరు విప్పలేదు. వేరేవాళ్లు బాగుపడవచ్చు, కానీ తెలంగాణ మాత్రం కూలిపోవాలి, ఎడారిగా మారాలి అనీ అలాగే మార్చారు కూడా! ఇది 25వ తప్పు. 26. ఉభయ ప్రాంతాలకు అవసరమున్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయంలో కూడా తెలంగాణకు చాలా అన్యాయం జరిగింది. మొదట అనుకున్న ప్రాజెక్టు ఏలేశ్వరం దగ్గరైతే, తన ప్రాంతానికి ఎక్కువ లాభం చేకూరాలని ఇంకో ఆంధ్రుడు కేఎల్ రావు ఆ ప్రాజెక్టును బాగా కిందికి నందికొండ వద్దకు జరిపారు. నందికొండ వద్ద నిర్మిస్తే నష్టం జరుగుతుందని తెలంగాణ వారికి తెలిసినా నిస్సహాయులైపోయారు. నెహ్రూ ఒప్పుకోవడంతో ఆయనే శంకుస్థాపన కూడా చేశారు. దాని వల్ల కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యే వరకు అంటే, 1954 నుంచి 2014 వరకు దాదాపు ఆరు దశాబ్దాలు ఫ్లోరైడ్ భూతం నల్లగొండ వాసుల ఆరోగ్యాన్ని తినేసింది. ఇది వలస నాయకులు చేసిన క్షమించరాని నేరం. ఇది 26వ తప్పు. అంతేకాక ఈ ప్రాజెక్టులో నిపుణులు నిర్దేశించినట్టు కాకుండా తెలంగాణ ప్రాంత ఆయకట్టును తగ్గించి ఆంధ్రా ఆయకట్టు పెంచారు. దీనికి కాల్వను కేఎల్ రావు మళ్లించాడు. కానీ, ఖర్చు మాత్రం రెండు ప్రాంతాలకు సమంగా పంచారు. ఈ పాపంలో మోసం, నైతిక విలువల హననం కూడా కలిశాయి. 27. వలస పాలకుల వివక్ష తెలంగాణ జిల్లాలను సంక్షోభంలో పడేసింది. అప్పర్ కృష్ణా, భీమా ప్రాజెక్టులను ఆపేయడంతో పాలమూరు జిల్లా ఎండిపోయింది. రైతుల్లో ఎక్కువ శాతం ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు కూలీ పనుల కోసం వలసపోయారు. కృష్ణా నదీ జలాలు రాయలసీమకు ఎక్కువగా తరలించాలని వలస వంచకులు ఈ ప్రాజెక్టులను నిలిపివేశారు. దాంతో 2014 వరకు రోజూ రాత్రి పూటకు 3 బస్సుల నిండా ఆ జిల్లా వాసులు ఇతర రాష్ట్రాలకు వలసపోయారు. ఇది మూడు తరాల వారిని హింసపెట్టిన వలస పాలకుల 27వ తప్పు. 2014 తర్వాత తెలంగాణ పాలనలో మార్పు వచ్చింది. ఇప్పుడు వలస బస్సులు ఆగిపోయాయి. 28. నిజాం రాజులు ప్రజలకు అత్యవసరమైన వ్యవసాయం పట్ల ఎంత శ్రద్ధ తీసుకున్నారంటే 1867 నాటికే ఏటా బడ్జెట్‌లో రూ.2 లక్షలు నీటిపారుదల రంగానికి కేటాయించేవారు. రోస్ అలెన్ అనే బ్రిటిష్ ఇంజినీర్, నీటిపారుదలరంగ నిపుణుడిని చీఫ్ ఇంజినీర్‌గా నియమించారు 1897లో. ఈ రంగం గురించి ఇంత శ్రద్ధ తీసుకున్న నిజాంకు వ్యతిరేకంగా పోట్లాడిన కమ్యూనిస్టులకు ఆంధ్రా కుటిలత్వాలు కండ్లబడలేదు. ఏ ఒక్కరోజూ, ఏ ఒక్క అన్యాయాన్నీ ఎదుర్కోవటానికి పోరాటం చేయలేదు.. అప్పుడప్పుడు మాటలు తప్ప. ఆ పార్టీకి కూడా, కాంగ్రెస్‌తోపాటు మంగళం పాడాలి తెలంగాణ ప్రజలు. ఇది ఈ పార్టీలు చేసిన 18వ పాపం! 19. నెహ్రూ మంత్రివర్గంలో ఆంధ్రా మనిషే అయిన కేఎల్ రావు అనే ఇంజినీర్ నీటిపారుదలశాఖ మంత్రిగా ఉండేవాడు. ఆయన స్పష్టంగా పోచంపాడు ప్రాజెక్టు తెలంగాణకు ఎంత ముఖ్యమో చెప్పాడు. అయినా 1958లో ఆ ప్రాజెక్టు సామర్థ్యాన్ని పావు వంతుకు తగ్గించాడు సంజీవరెడ్డి. 257 టీఎంసీలతో ఆరు జిల్లాలకు నీరు అందించాల్సిన ఆ ప్రాజెక్టును 60 టీఎంసీలతో 2 జిల్లాలకు మాత్రమే పరిమితం చేసి, పాపం మూటగట్టుకున్నాడు సంజీవరెడ్డి. దానితో ప్రతిపాదించిన ఉత్తర కాల్వ విద్యుత్తు ఉత్పాదన, దక్షిణ కాల్వ, మానేరు డ్యామ్ అన్నీ రద్దయిపోయాయి ఆయన మూలంగా. 20. ఇంకొక పని ఏమిటంటే.. లక్ష ఎకరాలకు సాగునీరు, హైదరాబాద్‌కు తాగునీరు అందించే దేవునూరు ప్రాజెక్టును నీలం సంజీవరెడ్డి నిష్కారణంగా రద్దు చేశాడు. అది గొప్ప బహుళార్థ సాధక ప్రాజెక్టు. తాగునీరు, సాగునీరు, విద్యుత్తు ఉత్పాదన చేసే బంగారు ప్రాజెక్టు ఆ నిరంకుశుడి వల్ల రద్దయిపోయింది. 21. ఈ ప్రాజెక్టును విరమించుకున్నందుకు పోచంపాడు సామర్థ్యాన్ని కుదించవద్దని ముఖ్యమంత్రిని రీజినల్ కమిటీ కోరింది. కానీ, తెలంగాణకు నష్టం చేకూర్చే పనికి పాల్పడ్డాడు.. సంజీవరెడ్డి. తెలంగాణ ప్రాంత తెలంగాణ నిధులతో నిర్మించిన కిన్నెరసాని ప్రాజెక్టు ఖమ్మం జిల్లాలోని నిరుపేద ఆదివాసీలకు ఎప్పుడూ ఉపయోగపడలేదు. అక్కడి నుంచి ధవళేశ్వరం ఆయకట్టు కింది ఆంధ్రా ప్రాంత భూముల్లో రెండో పంట కోసం 60 ఏండ్లు ఉపయోగపడింది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ప్రజలు వారి ప్రాంత నాయకుల ద్వారా బాగా లాభపడ్డారు. ఇది కాంగ్రెస్ 28వ తప్పు. ప్రాజెక్టులు, ఉద్యోగాలలో వలస పాలకులు చేసిన లెక్కలేనన్ని కిన్నెరసాని ప్రాజెక్టు ఖమ్మం జిల్లాలోని నిరుపేద ఆదివాసీలకు ఎప్పుడూ ఉపయోగపడలేదు.

# గీత కార్మికులకు మొండిచేయి



పల్లె వెలుగు ఫిబ్రవరి 20

తెలంగాణ కులవృత్తుల్లో కల్లు గీతకు విశిష్ట స్థానమున్నది. ఇక్కడి ప్రజల సాంస్కృతిక జీవనంలో కల్లు ఓ భాగం కావడమే అందుకు కారణం. పొలాల్లో, చెలకల్లో ఉండే ఎత్తైన చెట్లను ఎక్కి కల్లు గీయడం ఓ సాహసం, దినదిన గండం. అయినా వృత్తిలో భాగంగా గౌడన్నలు అనునిత్యం చెట్లు ఎక్కుతూనే ఉంటారు. తెలంగాణ కులవృత్తుల్లో కల్లు గీతకు విశిష్ట స్థానమున్నది. ఇక్కడి ప్రజల సాంస్కృతిక జీవనంలో కల్లు ఓ భాగం కావడమే అందుకు కారణం. పొలాల్లో, చెలకల్లో ఉండే ఎత్తైన చెట్లను ఎక్కి కల్లు గీయడం ఓ సాహసం, దినదిన గండం. అయినా వృత్తిలో భాగంగా గౌడన్నలు అనునిత్యం చెట్లు ఎక్కుతూనే ఉంటారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు మీద నుంచి కిందకు పడి ప్రాణాలు కోల్పోవడం, దివ్యాంగులు కావడం జరుగుతుంటుంది. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన గత రెండేండ్ల కాలంలో 850 మంది చెట్ల మీద నుంచి పడితే వారిలో 160 మందికి పైగా చనిపోయారు. మరో 180 మంది శాశ్వత దివ్యాంగులుగా మారారు. మరో 500 మంది వరకూ తీవ్ర గాయాల పాలయ్యారు. అయినా రాష్ట్ర సర్కార్‌లో ఉలుకూపలుకూ లేకపోవడం విడ్డూరం. 2024 జూలైలో సీఎం రేవంత్‌రెడ్డి ఇదిగో ఇప్పుడే ఎక్స్‌గ్రేషియా కోసం ఆదేశాలిస్తున్నామంటూ చెప్పారు. 20 నెలలైనా దాని గురించి అతీగతీ లేకపోవడం గమనార్హం. ఈ తీరు గీత కార్మికుల పట్ల సర్కార్ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు 'అందరికీ అన్నీ' అంటూ అరచేతిలో స్వర్గం చూపింది కాంగ్రెస్. అడ్డగోలు హామీలతో ఊరించింది. బీసీల కోసం ప్రత్యేకించి కామారెడ్డి డిక్లరేషన్ విడుదల చేసింది. గౌడన్నలకు అప్పటివరకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇస్తున్న ఎక్స్‌గ్రేషియా రూ.5 లక్షలను రూ.10 లక్షలకు పెంచుతామని అందులో భరోసా ఇచ్చింది. కానీ అసలుకే ఎసరు పెడుతారని గౌడన్నలు బహుశా ఊహించి ఉండరు. వారి పెన్షన్ రూ.4 వేలకు పెంచుతామని, వయోపరిమితిని 57 నుంచి 50 సంవత్సరాలకు తగ్గిస్తామని చెప్పింది. అటు పెన్షన్ పెంచనూ లేదు, ఇటు దరఖాస్తులు స్వీకరించనూ లేదు. చెట్టు మీద నుంచి పడకుండా కాపాడే కాటమయ్య రక్షణ కవచం కిట్లు ఇస్తామని ఆర్భాటంగా హామీ ఇచ్చింది. 2.2 లక్షల మంది సభ్యులుంటే అందులో పదో వంతు మందికి కూడా ఇవ్వలేదు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఇది పూర్తిగా రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం కిందకు వస్తుందని చెప్పక తప్పదు. స్వరాష్ట్ర సాధన తర్వాత ప్రథమ ముఖ్యమంత్రిగా రాష్ర ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన కేసీఆర్.. కులవృత్తుల అభ్యున్నతికి అపూర్వమైన రీతిలో ప్రణాళికలు రూపొందించి అమలు చేశారు. ముఖ్యంగా గీత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చొరవ చూపారు. ఎక్స్‌గ్రేషియాను రూ.2 లక్షల నుంచి ఒక్కసారిగా రూ.5 లక్షలకు పెంచారు. పాక్షిక వైకల్యానికి రూ.2 లక్షలు, పూర్తి వైకల్యానికి రూ.5 లక్షల పరిహారం అందించాలని నిర్ణయించారు. అధికార మార్పిడి జరిగిన 2023 లోనూ బీఆర్‌ఎస్ సర్కార్ 312 మంది బాధితుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిందన్న సంగతి ఇక్కడ గుర్తు చేసుకోవాలి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ మొండిచెయ్యి చూపుతుండటం బాధాకరం. కేసీఆర్ హయాంలో మద్యం షాపుల్లో గౌడన్నలకు 15 శాతం రిజర్వేషన్‌ను కల్పించిన విషయం తెలిసిందే. దానిని 25 శాతానికి పెంచుతామని, జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెడుతామని హామీలిచ్చి ఒక్కటీ అమలు చేయకుండా కాంగ్రెస్ సర్కార్ ఉసూరుమనిపిస్తున్నది. గీత కార్మికుల సంక్షేమానికి రూ.5 వేల కోట్లివ్వాలని సంఘాలు డిమాండ్ చేస్తే కేటాయించింది రూ.70 కోట్లు. అందులో ఖర్చు చేసింది అయిదో వంతు కూడా ఉండదు. ఆ మిగిలిన నిధులను ఈ మార్చి నెలాఖరులోగా ఖర్చు చేయకపోతే అవీ డుల్ల అవుతాయి. ట్యాంక్‌బండ్‌పై నీరా కేఫ్‌ను మూసేయడమే కాకుండా, నందనంలోని నీరా ప్రాసెస్ యూనిట్‌లో పనులను ప్రభుత్వం నిలిపివేసింది. మరోవైపు నామినేటెడ్ పదవుల్లోనూ గీత కార్మిక సామాజిక వర్గాన్ని చిన్నచూపే చూస్తున్నది. కాంగ్రెస్ పాలనలో గీతన్నల సంక్షే మం హళ్లికి హళ్లి, సున్నకు సున్న అన్నట్టుగా తయారైంది. ఈ నేపథ్యంలో తమ డిమాండ్ల సాధనకు తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఇది పూర్తిగా రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం కిందకు వస్తుందని చెప్పక తప్పదు. స్వరాష్ట్ర సాధన తర్వాత ప్రథమ ముఖ్యమంత్రిగా రాష్ర ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన కేసీఆర్.. కులవృత్తుల అభ్యున్నతికి అపూర్వమైన రీతిలో ప్రణాళికలు రూపొందించి అమలు చేశారు. ముఖ్యంగా గీత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చొరవ చూపారు. ఎక్స్‌గ్రేషియాను రూ.2 లక్షల నుంచి ఒక్కసారిగా రూ.5 లక్షలకు పెంచారు. పాక్షిక వైకల్యానికి రూ.2 లక్షలు, పూర్తి వైకల్యానికి రూ.5 లక్షల పరిహారం అందించాలని నిర్ణయించారు. అధికార మార్పిడి జరిగిన 2023 లోనూ బీఆర్‌ఎస్ సర్కార్ 312 మంది బాధితుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిందన్న సంగతి ఇక్కడ గుర్తు చేసుకోవాలి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ మొండిచెయ్యి చూపుతుండటం బాధాకరం. కేసీఆర్ హయాంలో మద్యం షాపుల్లో గౌడన్నలకు 15 శాతం రిజర్వేషన్‌ను కల్పించిన విషయం తెలిసిందే. దానిని 25 శాతానికి పెంచుతామని, జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెడుతామని హామీలిచ్చి ఒక్కటీ అమలు చేయకుండా కాంగ్రెస్ సర్కార్ ఉసూరుమనిపిస్తున్నది. గీత కార్మికుల సంక్షేమానికి రూ.5 వేల కోట్లివ్వాలని సంఘాలు డిమాండ్ చేస్తే కేటాయించింది రూ.70 కోట్లు. అందులో ఖర్చు చేసింది అయిదో వంతు కూడా ఉండదు. ఆ మిగిలిన నిధులను ఈ మార్చి నెలాఖరులోగా ఖర్చు చేయకపోతే అవీ డుల్ల అవుతాయి. గౌడన్నలు నిరాహార దీక్ష చేపట్టాల్సి రావడం దురదృష్టకరం. ఓటుకోసం కాంగ్రెస్ అరచేతిలో స్వర్గం చూపించి, అధికారం దక్కగా నే హామీలను అటకెక్కించింది. గౌడన్నలకు ఇచ్చిన హామీలను ఇప్పటికైనా నెరవేర్చకపోతే రాష్ట్ర సర్కార్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. స్వరాష్ట్ర సాధన తర్వాత ప్రథమ ముఖ్యమంత్రిగా రాష్ర ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన కేసీఆర్.. కులవృత్తుల అభ్యున్నతికి అపూర్వమైన రీతిలో ప్రణాళికలు రూపొందించి అమలు చేశారు.ఆ మిగిలిన నిధులను ఈ మార్చి నెలాఖరులోగా ఖర్చు చేయకపోతే అవీ డుల్ల అవుతాయి.

## రాష్ట్రస్థాయి సెమినార్ లో ప్రశంసలందుకున్న కల్వల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్




కేసముద్రం, ఫిబ్రవరి 20
స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ తెలంగాణ (ఎస్ సి ఈ ఆర్ టి) ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి గణిత సెమినార్‌లో కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ కు ప్రత్యేక గుర్తింపు సాధించారు. మ్యాథమెటిక్స్ బిహైండ్ మిడ్ డే మీల్ – రియలిస్టిక్ అప్రోచ్ టు లర్నింగ్ మ్యాథమెటిక్స్ అనే అంశంపై ఆయన సమర్పించిన పరిశోధన పత్రం రాష్ట్రస్థాయిలో ప్రశంసలు అందుకుంది. మహబూబాబాద్ జిల్లా నుంచి గణితశాస్త్ర విభాగంలో ఎంపికైన ఏకైక గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కావడం విశేషం. మధ్యాహ్న భోజన పథకంలో ఉపయోగించే గణిత సూత్రాలను అన్వయిస్తూ విద్యార్థులకు గణితాన్ని, నిత్యజీవితానికి అనుసంధానం చేసి, విశ్లేషణాత్మక దృష్టిని పెంపొందించే వినూత్న ప్రయత్నానికి రాష్ట్రస్థాయి గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ ను అభినందించారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఆర్థిక సహాయం.**

ఆదోని (పల్లె వెలుగు):
ఈరోజు అనగా 19-02-2026 న ఆదోని 18వ వార్డు ఎం ఎం కాలనీలో అనారోగ్యంతో దొరసాలమ్మ (60) మృతి చెందిన సంగతి తెలియగానే, ఆదోని మాజీ శాసనసభ్యులు వై. సాయి ప్రసాద్ రెడ్డి



చలించి, మానవతా దృక్పథంతో మృతురాలు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే మృతురాలు కు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేపట్టాలి

**-ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**

(పల్లె వెలుగు):
రాష్ట్రంలో ఎత్తిపోతల పథకాల మరమ్మతులను థర్డ్ పార్టీ ఏజన్సీలతో చేయించాలనే ప్రభుత్వ నిర్ణయం ఏళ్లతరబడి కార్యరూపం దాల్చడం లేదని, ఇప్పటికైనా చేపట్టాలని చిలకలూరిపేట శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. శాసన సభ 'జీరో అవర్'లో గురువారం ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఎత్తిపోతల పథకాలు ఉన్నాయని, వీటిలో కొన్నింటికి అత్యవసరంగా మరమ్మతులు చేపట్టాల్సి ఉందని తెలిపారు. జలవనరుల శాఖ నుంచైనా కొంత నిధులు కేటాయించి పనులు చేపట్టాలని కోరారు. వాల్మీకి బోయలను ఎస్‌టిలుగా గుర్తించేందుకు అవరమైన చర్యలు తీసుకోవాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. వాల్మీకి బోయలు పక్క రాష్ట్రాల్లో ఎస్‌టిల జాబితాలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో మాత్రం బిసిలుగా గుర్తిస్తున్నట్లు చెప్పారు. పోలీసు వ్యవస్థలో ఏళ్లతరబడి పదోన్నతులు కల్పించడం లేదని విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సభ దృష్టికి తెచ్చారు. సిఐలకు డిఎస్‌పిలుగా పదోన్నతులు ఇవ్వడం లేదని, విఆర్‌లో ఉన్న అధికారులకు జీతాలు ఇవ్వడం లేదని తెలిపారు. ప్రోటోకాల్ అలవెన్స్‌ను పెంచుతామని గత సమావేశాల్లో హోం మంత్రి హామీ ఇచ్చినా అమలు కాలేదన్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా 159 కొత్త అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రభుత్వాన్ని కోరారు. 215 అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, వాటికి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నందికొట్కూరు సరస్వతి అమ్మవారి దేవస్థానానికి రోడ్లు, విద్యుత్ లైన్ల ఏర్పాటుకు అటవీశాఖ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడుతుందని, తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జి.జయసూర్య ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. గోదావరి పుష్కరాల సందర్భంగా దేశం నలుమూలల నుంచి వచ్చే యాత్రికులకు అవసరమైన ఏర్పాటు చేయాలని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయక్ సభ దృష్టికి తెచ్చారు. పుషరఘాట్‌లు, ఇతర అవసరమైన ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరారు. మండపేట ప్రభుత్వాసుపత్రిని వంద పడకలకు పెంచాలని స్థానిక ఎమ్మెల్యే వి.జోగేశ్వరరావు కోరారు. గత ప్రభుత్వ హయాంలో వంద పడకలు మంజూరుకపోయినా, అయినట్లు మభ్యపెట్టి కొత్త భవనం నిర్మాణాన్ని ప్రారంభించి అసంపూర్తిగా నిలిపివేశారని తెలిపారు.

# ధాన్యం బోనస్‌పై కేంద్రం కత్తి

పల్లె వెలుగు ఫిబ్రవరి 20

ధాన్యం బోనస్‌పై కేంద్రం కత్తి 'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అనే భక్తి భావనతో మొదటి అన్నం ముద్దను కండ్లకు అద్దుకుంటాం. కడుపు నిండా భోజనం పెట్టిన వారిని 'అన్నదాతా సుఖీభవా!' అంటూ వినమ్రంగా నమస్కరిస్తాం. వారి క్షేమాన్ని ఆకాంక్షిస్తాం. చివరకు హోటల్‌కు వెళ్లినప్పుడు కూడా ఆహార పదార్థాలు వడ్డించిన సర్వర్ చేతికి సైతం ప్రేమగా ఎంతోకొంత డబ్బులు ఇచ్చి వస్తాం. 'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అనే భక్తి భావనతో మొదటి అన్నం ముద్దను కండ్లకు అద్దుకుంటాం. కడుపు నిండా భోజనం పెట్టిన వారిని 'అన్నదాతా సుఖీభవా!' అంటూ వినమ్రంగా నమస్కరిస్తాం. వారి క్షేమాన్ని ఆకాంక్షిస్తాం. చివరకు హోటల్‌కు వెళ్లినప్పుడు కూడా ఆహార పదార్థాలు వడ్డించిన సర్వర్ చేతికి సైతం ప్రేమగా ఎంతోకొంత డబ్బులు ఇచ్చి వస్తాం. తిండి గింజలు పండించే రైతును అన్నదాతగా గౌరవించుకుంటాం. ఇది ఈ దేశ ప్రజల సంస్కారం. కానీ, రైతుల పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వ్యవహార శైలి ఇందుకు విరుద్ధంగా ఉన్నది. అన్నం, వస్త్రాలు అందించే రైతులను శాపగ్రస్తులను చేసే విధానాలు అవలంబిస్తున్నది. ధాన్యం, పత్తి, సోయాబీన్ తదితర ఉత్పత్తుల కొనుగోళ్ల విషయంలో ఇప్పటికే అనేక పరిమితులు విధించింది. రైతులను తాను ఇబ్బందులు పెట్టడమే కాకుండా, అన్నదాతలను ఏదో ఒక స్థాయిలో ఆదుకొనేందుకు ముందుకు వస్తున్న రాష్ట్ర ప్రభుత్వాల మీద కూడా కన్నెర్రజేస్తున్నది. ఇందుకు తాజా ఉదాహరణ కేరళ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం రాసిన లేఖ! వరి పండించే రైతులకు కేరళలో అందజేస్తున్న బోనస్ ధరను నిలిపివేయాలన్నది ఆ లేఖ సారాంశం. ఇది ఒక్క కేరళకే కాదు, తెలంగాణతోపాటు మరికొన్ని రాష్ట్రాల రైతులకు కూడా పిడుగులాంటి దుర్వార్తే! ఇష్టానుసారంగా ధాన్యం సేకరించడం వల్ల నిల్వలు పేరుకుపోతున్నాయని, ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నదని ఆ లేఖలో పేర్కొన్నది. రైతులకు బోనస్ ఆపకపోతే, ధాన్యం కొనుగోళ్లు చేయబోమని కూడా హెచ్చరించింది. అయితే, ఎంఎస్‌పీతోపాటు బోనస్ కూడా చెల్లిస్తామని కేరళలోని వామపక్ష ప్రభుత్వం తెగేసి చెప్పింది. ఒకవేళ కేంద్రం కొనకపోతే, తామే సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేసే అంశాన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపట్టేందుకు కేరళ ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టు తెలుస్తున్నది. బోనస్ చెల్లింపులపై కేంద్రం ఇదే వైఖరి అవలంబిస్తే, తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాలు ఏం చేస్తాయనేది ఆసక్తికర అంశం. కేంద్ర ప్రభుత్వం వడ్లను రెండు రకాలుగా విభజించి కామన్ గ్రేడ్‌కు రూ.2,369, గ్రేడ్-1కు రూ.2,389 చొప్పున కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)గా నిర్ణయించింది. అయితే, తాము పెట్టే పెట్టుబడులతో పోల్చుకుంటే ఇది చాలా తక్కువ అని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు రాష్ట్రాలు ధాన్యం, గోధుమలకు కేంద్రం ప్రకటించిన ఎంఎస్‌పీకి అదనంగా మరికొంత జోడించి బోనస్ ధర అందజేస్తున్నాయి. కేరళతోపాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు వరికి క్వింటాల్‌కు దాదాపు రూ.700 బోనస్ చెల్లిస్తున్నాయి. గుజరాత్, రాజస్థాన్‌లోనూ గోధుమలకు కొద్ది మొత్తంలో బోనస్ అందజేస్తున్నాయి. తెలంగాణలో వరితోపాటు మరికొన్ని పంటలకు కూడా బోనస్ చెల్లిస్తామని కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పినప్పటికీ, సన్నధాన్యానికి మాత్రమే పరిమితం చేసింది. అయితే, రైతులకు బోనస్ డబ్బుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతున్నదనే విమర్శలున్నాయి. వడ్లకు కేంద్రం ప్రకటించిన ఎంఎస్‌పీతోపాటు ఆయా రాష్ట్రాలు ఇస్తున్న బోనస్ కూడా కలుపుకొంటే, క్వింటాల్‌కు రూ.2,800 నుంచి రూ.3,000 వరకు లభిస్తున్నది. రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులకు కాకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేందుకే మొగ్గు చూపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వాల మెడ మీద కేంద్రం ఆంక్షల కత్తి పెడుతున్నది. బోనస్ చెల్లించి కొనుగోళ్లు చేయవద్దంటూ కట్టడి చేసేందుకు యత్నిస్తున్నది. ధాన్యం సేకరణ, బఫర్ స్టాక్‌ల నిర్వహణ, బోనస్ చెల్లింపులను కూడా 'ప్రజాధనం దుర్వినియోగం'గా పరిగణించే స్థితిలో మోదీ సర్కార్ ఉన్నదంటే ఎవరి ప్రయోజనాలను కోరుతున్నట్టు? ఏ మార్కెట్ శక్తుల మేలును ఆశించి బోనస్‌పై అసహనం వ్యక్తంచేస్తున్నట్టు? అమెరికాతో ట్రేడ్ డీల్ కుదిరిందని గొప్పలు చెప్పుకొంటూ, ఆ ఒప్పందంలో ఏమున్నదో బహిర్గతం చేయకుండా, రాష్ట్రాలపై ఆంక్షల కత్తి ఎత్తుతున్న సందర్భాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ఒక్క ధాన్యం విషయంలోనే కాదు; పత్తి, సోయాబీన్ కొనుగోళ్ల విషయంలోనూ కేంద్రం వ్యవహరిస్తున్న తీవ్ర అభ్యంతరకరంగానే ఉన్నది. రైతుల నుంచి ఎకరానికి ఏడు క్వింటాళ్లకు మించి పత్తి కొనబోమని చెప్తున్నది. అలాంటప్పుడు అంతకు మించిన దిగుబడి సాధించిన రైతులు మిగిలిన పత్తిని ఎవరికి అమ్ముకోవాలి? ఏ మార్కెట్ శక్తులను ప్రాధేయపడాలి? మరోవైపు, పెరుగుతున్న పంటల విస్తీర్ణం, రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా తదితర ఎరువులను అందుబాటులో ఉంచడంలో విఫలమవుతున్నది. దేశంలో యూరియా వాడకం దాదాపు 40 మిలియన్ టన్నులకు చేరుకోగా, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల ద్వారా ఉత్పత్తి మాత్రం 32 మిలియన్ టన్నుల లోపు ఉంటున్నది. లోటును పూడ్చుకొనేందుకు విదేశాల మీద ఆధారపడాల్సి వస్తున్నది. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువుల ఉత్పత్తులు పెరగకపోవడం, ఉత్పత్తి అయిన వాటిని కూడా సకాలంలో ప్రణాళికాబద్ధంగా గ్రామాలకు చేర్చడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్న కారణంగా యూరియా కొరత తీవ్ర సమస్యగా మారుతున్నది. రైతులకు ఈ కష్టాలు చాలవన్నట్టు యూరియా కొనాలన్నా, పత్తి అమ్ముకోవాలన్నా యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవడం తప్పనిసరి చేసింది. భవిష్యత్తులో ఈ విధానాన్ని ఇతర పంటలు, ఎరువులు, విత్తనాలకు కూడా విస్తరించే అవకాశం లేకపోలేదు. దీంతో ప్రతి రైతూ తప్పనిసరిగా స్మార్ట్‌ఫోన్ కొనుక్కోవాల్సిన దుస్థితిని సృష్టించింది. రైతుల మీద బలవంతంగా యాప్‌ల సంస్కృతిని రుద్దడంలో ఉద్దేశం ఏమిటి? స్మార్ట్‌ఫోన్ కంపెనీల, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ల మార్కెట్ విస్తృతికి ప్రభుత్వాలు అందిస్తున్న సహకారంగా భావించాలా? దీని మర్మమేమిటి? ఏ గ్రామంలో ఎంత వ్యవసాయ భూమి ఉన్నదో, ఏ భూమిలో ఏయే పంటలు పండిస్తున్నారో, శాటిలైట్ చిత్రాలు సహా కచ్చితమైన లెక్కలు ప్రభుత్వాల వద్ద ఉంటున్నాయి. వాటికి అనుగుణంగా ముందుగానే విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసి, పంపిస్తే రైతులకు ఇన్ని తిప్పలు ఉండవు కదా! విత్తనాలు, ఎరువుల కోసం రాస్తారోకోలు, ధర్నాలు చేసిన రైతులు, ఇప్పుడు 'ఈ యాప్‌లు మాకొద్దు మహాప్రభో' అంటూ ఆందోళనలు చేయాల్సిన దుస్థితిలో చిక్కుకుంటే అది రైతు సంక్షేమం అనిపించుకోదు. రైతులు ముక్తకంఠంతో కోరుతున్నది ఒక్కటే.. నీళ్లు, కరెంటు, విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలని, పంటలకు శాస్త్రీయ పద్ధతిలో కనీస మద్దతు ధర ఇప్పించాలని, మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపర్చాలని! వీటిని తీర్చితే చాలు! కేంద్ర ప్రభుత్వం వడ్లను రెండు రకాలుగా విభజించి కామన్ గ్రేడ్‌కు రూ.2,369, గ్రేడ్-1కు రూ.2,389 చొప్పున కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)గా నిర్ణయించింది. అయితే, తాము పెట్టే పెట్టుబడులతో పోల్చుకుంటే ఇది చాలా తక్కువ అని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.తెలంగాణతోపాటు మరికొన్ని రాష్ట్రాల రైతులకు కూడా పిడుగులాంటి దుర్వార్తే! ఇష్టానుసారంగా ధాన్యం సేకరించడం వల్ల నిల్వలు పేరుకుపోతున్నాయని, ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నదని ఆ లేఖలో పేర్కొన్నది. రైతులకు బోనస్ ఆపకపోతే, ధాన్యం కొనుగోళ్లు చేయబోమని కూడా హెచ్చరించింది. అయితే, ఎంఎస్‌పీతోపాటు బోనస్ కూడా చెల్లిస్తామని కేరళలోని వామపక్ష ప్రభుత్వం తెగేసి చెప్పింది. ఒకవేళ కేంద్రం కొనకపోతే, తామే సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేసే అంశాన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపట్టేందుకు కేరళ ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టు తెలుస్తున్నది. బోనస్ చెల్లింపులపై కేంద్రం ఇదే వైఖరి అవలంబిస్తే, తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాలు ఏం చేస్తాయనేది ఆసక్తికర అంశం. కేంద్ర ప్రభుత్వం వడ్లను రెండు రకాలుగా విభజించి కామన్ గ్రేడ్‌కు రూ.2,369, గ్రేడ్-1కు రూ.2,389 చొప్పున కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)గా నిర్ణయించింది. అయితే, తాము పెట్టే పెట్టుబడులతో పోల్చుకుంటే ఇది చాలా తక్కువ అని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు రాష్ట్రాలు ధాన్యం, గోధుమలకు కేంద్రం ప్రకటించిన ఎంఎస్‌పీకి అదనంగా మరికొంత జోడించి బోనస్ ధర అందజేస్తున్నాయి. కేరళతోపాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు వరికి క్వింటాల్‌కు దాదాపు రూ.700 బోనస్ చెల్లిస్తున్నాయి. గుజరాత్, రాజస్థాన్‌లోనూ గోధుమలకు కొద్ది మొత్తంలో బోనస్ అందజేస్తున్నాయి. తెలంగాణలో వరితోపాటు మరికొన్ని పంటలకు కూడా బోనస్ చెల్లిస్తామని కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పినప్పటికీ,



సన్నధాన్యానికి మాత్రమే పరిమితం చేసింది. అయితే, రైతులకు బోనస్ డబ్బుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతున్నదనే విమర్శలున్నాయి. వడ్లకు కేంద్రం ప్రకటించిన ఎంఎస్‌పీతోపాటు ఆయా రాష్ట్రాలు ఇస్తున్న బోనస్ కూడా కలుపుకొంటే, క్వింటాల్‌కు రూ.2,800 నుంచి రూ.3,000 వరకు లభిస్తున్నది. రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులకు కాకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేందుకే మొగ్గు చూపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వాల మెడ మీద కేంద్రం ఆంక్షల కత్తి పెడుతున్నది. బోనస్ చెల్లించి కొనుగోళ్లు చేయవద్దంటూ కట్టడి చేసేందుకు యత్నిస్తున్నది. ధాన్యం సేకరణ, బఫర్ స్టాక్‌ల నిర్వహణ, బోనస్ చెల్లింపులను కూడా 'ప్రజాధనం దుర్వినియోగం'గా పరిగణించే స్థితిలో మోదీ సర్కార్ ఉన్నదంటే ఎవరి ప్రయోజనాలను కోరుతున్నట్టు? ఏ మార్కెట్ శక్తుల మేలును ఆశించి బోనస్‌పై అసహనం వ్యక్తంచేస్తున్నట్టు? అమెరికాతో ట్రేడ్ డీల్ కుదిరిందని గొప్పలు చెప్పుకొంటూ, ఆ ఒప్పందంలో ఏమున్నదో బహిర్గతం చేయకుండా, రాష్ట్రాలపై ఆంక్షల కత్తి ఎత్తుతున్న సందర్భాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ఒక్క ధాన్యం విషయంలోనే కాదు; పత్తి, సోయాబీన్ కొనుగోళ్ల విషయంలోనూ కేంద్రం వ్యవహరిస్తున్న తీవ్ర అభ్యంతరకరంగానే ఉన్నది. రైతుల నుంచి ఎకరానికి ఏడు క్వింటాళ్లకు మించి పత్తి కొనబోమని చెప్తున్నది. అలాంటప్పుడు అంతకు మించిన దిగుబడి సాధించిన రైతులు మిగిలిన పత్తిని ఎవరికి అమ్ముకోవాలి? ఏ మార్కెట్ శక్తులను ప్రాధేయపడాలి? మరోవైపు, పెరుగుతున్న పంటల విస్తీర్ణం, రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా తదితర ఎరువులను అందుబాటులో ఉంచడంలో విఫలమవుతున్నది. దేశంలో యూరియా వాడకం దాదాపు 40 మిలియన్ టన్నులకు చేరుకోగా, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల ద్వారా ఉత్పత్తి మాత్రం 32 మిలియన్ టన్నుల లోపు ఉంటున్నది. లోటును పూడ్చుకొనేందుకు విదేశాల మీద ఆధారపడాల్సి వస్తున్నది. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువుల ఉత్పత్తులు పెరగకపోవడం, ఉత్పత్తి అయిన వాటిని కూడా సకాలంలో ప్రణాళికాబద్ధంగా గ్రామాలకు చేర్చడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్న కారణంగా యూరియా కొరత తీవ్ర సమస్యగా మారుతున్నది. రైతులకు ఈ కష్టాలు చాలవన్నట్టు యూరియా కొనాలన్నా, పత్తి అమ్ముకోవాలన్నా యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవడం తప్పనిసరి చేసింది. భవిష్యత్తులో ఈ విధానాన్ని ఇతర పంటలు, ఎరువులు, విత్తనాలకు కూడా విస్తరించే అవకాశం లేకపోలేదు. దీంతో ప్రతి రైతూ తప్పనిసరిగా స్మార్ట్‌ఫోన్ కొనుక్కోవాల్సిన దుస్థితిని సృష్టించింది. రైతుల మీద బలవంతంగా యాప్‌ల సంస్కృతిని రుద్దడంలో ఉద్దేశం ఏమిటి? స్మార్ట్‌ఫోన్ కంపెనీల, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ల మార్కెట్ విస్తృతికి ప్రభుత్వాలు అందిస్తున్న సహకారంగా భావించాలా? దీని మర్మమేమిటి? ఏ గ్రామంలో ఎంత వ్యవసాయ భూమి ఉన్నదో, ఏ భూమిలో ఏయే పంటలు పండిస్తున్నారో, శాటిలైట్ చిత్రాలు సహా కచ్చితమైన లెక్కలు ప్రభుత్వాల వద్ద ఉంటున్నాయి. వాటికి అనుగుణంగా ముందుగానే విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసి, పంపిస్తే రైతులకు ఇన్ని తిప్పలు ఉండవు కదా! విత్తనాలు, ఎరువుల కోసం రాస్తారోకోలు, ధర్నాలు చేసిన రైతులు, ఇప్పుడు 'ఈ యాప్‌లు మాకొద్దు మహాప్రభో' అంటూ ఆందోళనలు చేయాల్సిన దుస్థితిలో చిక్కుకుంటే అది రైతు సంక్షేమం అనిపించుకోదు. రైతులు ముక్తకంఠంతో కోరుతున్నది ఒక్కటే.. నీళ్లు, కరెంటు, విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలని, పంటలకు శాస్త్రీయ పద్ధతిలో కనీస మద్దతు ధర ఇప్పించాలని, మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపర్చాలని! వీటిని తీర్చితే చాలు! కేంద్ర ప్రభుత్వం వడ్లను రెండు రకాలుగా విభజించి కామన్ గ్రేడ్‌కు రూ.2,369, గ్రేడ్-1కు రూ.2,389 చొప్పున కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)గా నిర్ణయించింది. అయితే, తాము పెట్టే పెట్టుబడులతో పోల్చుకుంటే ఇది చాలా తక్కువ అని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com